

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 3 అక్టోబర్ 2023 16 పేజీలు


## మహాత్మాగాంధీ సిద్ధాంతాలు ఎప్పటికీ అనుసరణీయం



2లో..

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**


*హన్మకొండ,ప్రభాతవార్త*

మహాత్మాగాంధీ సత్యాగ్రహం అహింస సిద్దాంతాలు ఎప్పటికీ అనుసరణీయమని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. సోమవారం మహాత్మగాంధీ 154వ జయంతిని పురస్క రించుకుని వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ స్తానిక సంస్దలు అశ్విని తానాజీ వాకాడే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు..

## పాఠ్యపుస్తకాల కోసం... నిరీక్షణ!

2లో..





- విద్యార్థులకు తప్పని తిప్పలు
- అక్టోబర్ 5 నుంచి ఎస్ఎ-1 పరీక్షలు
- పుస్తకాల పంపిణీకి విద్యార్థి సంఘాల డిమాండ్

*జనగామ ప్రభాతవార్త*


విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు మాసాలు గడిచింది. 2023-24 విద్యాసంవత్సరంలో పాఠశాలల పున:ప్రారంభం నాటికి సరిపడా పాఠ్యపుస్తకాలు అందచేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ నేటికి అమలుకు నోచుకోలేదు. దీంతో విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. అన్ని సబ్జెక్టులకు సంబంధించి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయకపోవడంతో చదువులో విద్యార్థులు వెనుకబడిపోతున్నారు. సిసిఈ పద్ధతిలో ప్రథమ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు తప్పనిసరిగా ఉండాలి. ఉపాధ్యాయులు విద్యాబోధన చేసే సమయంలో విద్యార్థులు తప్పనిసరిగా పాఠ్యపుస్తకాలను ఉపయోగించాల్సి వుంటుంది. ఈ నేపథ్యంలో నేటికీ సరిపడా పాఠ్యపుస్తకాలు అందకపోవడంతో విద్యార్థులు కొంత కాలంగా ఎదురుచూస్తున్నారు. కొందరు విద్యార్థులు గత విద్యాసంవత్సరానికి సంబంధించిన పాత పాఠ్యపుస్తకాలతో సరిపెట్టుకుంటున్నారు. పుస్తకాల అవసరం ఉన్నందున పాత పుస్తకాలను వినియోగించక తప్పడం లేదు. పలు సబ్జెక్టులకు సంబంధించి పార్ట్-1 పుస్తకాలు రాగా పార్ట్-2 పుస్తకాలు రాలేదు. దీంతో విద్యార్థులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలల్లో ముమ్మరంగా తరగతులు జరుగుతున్నాయి. నిర్ణయించిన షెడ్యూల్, విద్యాశాఖ..

## కార్మికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

2లో...

**ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

*హన్మకొండ,ప్రభాతవార్త*



కార్మికులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ప్రభుత్వం చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం కాజీపేట లోని ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడారు. ఎక్కడలేని విధంగా ప్రతి సంవత్సరంలో మే నెలలో కార్మిక మాస ఉత్సవాలను దిగ్విజయంగా జరుపుకుంటున్నామన్నారు. గతంలో మనం చూసినట్లయితే గత ప్రభుత్వాలు కార్మికులకు ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదని తెలంగాణ వచ్చాక కార్మికుల బాగోగులు చూస్తూ కార్మికుల శ్రేయస్సు ధ్యేయంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. కార్మిక మాస ఉత్సవాలు జరుపు తుంటే ఒకానొకా సందర్భంలో ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ నన్ను పిలుచుకుని కార్మిక మాసోత్సవంలో ఎం చేస్తారు అని అడిగారని కార్మికుల శ్రేయస్సు ధ్యేయంగా కార్మికుల పిల్లలు కార్మికులుగా జీవించకూడదనే ఉద్దేశంతో ఈ మాసోత్సవాలు నిర్వహించి వారికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వారిలో మనోధైర్యాన్ని నింపడమే కార్మిక మాసోత్సవ ఉద్దేశమని అన్నారు. కార్మిక భవనాల నిర్మాణం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా మన ప్రభుత్వంనిర్మాణాలకు అనుమతి ఇచ్చి ఆ భవనాలలో టాస్క్ ద్వారా స్కిల్ డెవలపె మ్రంట్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. భవన నిరా మ్రణం కోసం రెండు కోట్ల నిధులను కేటాయించినట్లు తెలిపారు. ఆరో తారీఖున కేటీఆర్ చేతుల మీదుగా ఆ నిధులను అందిస్తామని తెలిపారు. కార్మికులు ఐక్యంగా ఉండి కార్మికుల పురాభివృద్ధి కోసంకష్టపడుతున్న బిఆర్ఎస్ పార్టీని నన్ను ఆశీర్వ దించాలని కోరారు.

## సమస్యలపై జర్నలిస్టుల నిరసన... ప్రదర్శన

వివరాలు 2 లో..



**మంత్రి ఎర్రబెల్లి, చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ సంఘీభావం**

*హన్మకొండ,ప్రభాతవార్త*

జర్న లిస్టుల డిమాండ్స్ డేను పురస్క రించు కుని సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రం లోని పబ్లిక్ గార్డెన్‌లో టీయూ డబ్యూజే (ఐజేయు) హన్మకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జర్న లిస్టులు నిరసన ప్రదర్శన నిర్వ హించారు. గాంధీ జయంతిని పురస్క రించు..

## ఖైదీలు తప్పులు సరిదిద్దుకొని సన్మార్గంలో నడవాలి

**జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

వివరాలు 16 లో..



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

క్షణికావేశంలో తెలియక కొంతమంది తప్పులు చేస్తారని ఆ తప్పులను గుర్తించి సరిదిద్దుకొని...

# మహాత్మాగాంధీ సిద్ధాంతాలు ఎప్పటికి అనుసరణీయం

హన్మకొండ,ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** మహాత్మాగాంధీ సత్యాగ్రహం అహింస సిద్ధాంతాలు ఎప్పటికీ అనుసరణీయమని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. సోమవారం మహాత్మ గాంధీ 154వ జయంతిని పురస్క రించుకుని వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యా లయంలో జిల్లా అదనపు కలెక్టర్ స్తానిక సంస్థలు అశ్విని తానాజీ వాకాడే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవాళికి గొప్ప సందేశం మార్గాన్ని చూపించిన గొప్ప వ్యక్తి మహాత్మాగాంధీ అని అన్నారు. భారత స్వతంత్ర సంగ్రామంలో పాలుపంచుకుంటున్న నేతలందరినీ ఒక తాటిపైకి



తీసుకువచ్చి తన ప్రసంగాల ద్వారా భారతదేశ స్వాతంత్ర ఆవశ్యకతను తెలియ చేసి దేశంలోని ప్రజల ందరినీ స్వాతంత్ర సంగ్రామంలో భాగస్వా ములను చేసి తన అహింస సత్యాగ్రహం అనే సిద్ధాంతాలతో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం అధిపతులతో శాంతియుతంగా పోరాటం సాగించి దేశ స్వాతంత్రం సాధనలో ప్రధాన పోషించిన మహాత్మాగాంధీ భారతదేశ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచి పోతారని అన్నారు. యువత గాంధీజీ బాటలో నడిచి ప్రపంచ శాంతికి కృషి చేయా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ ఫలాలు సక్రమంగా ప్రజలకు అందించేందుకు అధికా రులంతా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, కలెక్టర్ కార్యాలయ సూప రిండెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

హన్మకొండ,ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** కార్మికులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ప్రభుత్వం చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. సోమవారం కాజీపేట లోని ప్రైవేట్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హాజరై మాట్లాడారు. ఎక్కడలేనివిధంగా ప్రతి సంవత్సరంలో మే నెలలో కార్మిక మాస ఉత్సవాలను దిగ్విజయంగా జరుపు కుంటున్నామన్నారు. గతంలో మనం చూసి నట్లయితే గత ప్రభుత్వాలు కార్మికులకు ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదని తెలంగాణ వచ్చాక కార్మికుల బాగోగులు చూస్తూ కార్మికుల శ్రేయస్సు ధ్యేయంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. కార్మిక మాస ఉత్సవాలు జరుపుతుంటే ఒకానొకా సంద ర్భంలో ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ నన్ను పిలుచుకుని కార్మిక మాసోత్సవంలో ఎం చేస్తారు అని అడిగారని కార్మికుల శ్రేయస్సు ధ్యేయంగా కార్మికుల పిల్లలు కార్మి కులుగా జీవించకూడదనే ఉద్దేశంతో ఈ మాసోత్సవాలు నిర్వహించి



వారికి అవగాహన కార్యక్ర మాలు ఏర్పాటు చేసి వారిలో మనోధై ర్యాన్ని నింపడమే కార్మిక మాసోత్సవ ఉద్దేశమని అన్నారు. కార్మిక భవనాల నిర్మాణం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా మన ప్రభుత్వం నిర్మాణాలకు అనుమతి ఇచ్చి ఆ భవనాలలో టాస్క్ ద్వారా స్కిల్ డెవలపె ్మంట్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. భవన నిరా ్మణం కోసం రెండు కోట్ల నిధులను కేటాయించినట్లు తెలి పారు. ఆరో తారీఖున కేటీఆర్ చేతుల మీదుగా ఆ నిధులను అంది స్తామని తెలిపారు. కార్మికులు ఐక్యంగా ఉండి కార్మికుల పురాభివృద్ధి కోసం కష్ట పడుతున్న బిఆర్ఎస్ పార్టీని నన్ను ఆశీర్వ దించాలని కోరారు.

# సరిపడా అందని పాఠ్య పుస్తకాలు

జనగామ ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు మాసాలు గడిచింది. 2023-24 విద్యాసంవత్సరంలో పాఠశాలల పున:ప్రారంభం నాటికి సరిపడా పాఠ్యపుస్తకాలు అందచేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ నేటికి అమలుకు నోచుకోలేదు. దీంతో విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదు. అన్ని సబ్జెక్టులకు సంబంధించి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయక పోవడంతో చదువులో విద్యార్థులు వెనుకబడి పోతున్నారు. సిసిఈ పద్ధతిలో ప్రథమ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు తప్పనిసరిగా ఉండాలి. ఉపాధ్యా యులు విద్యాబోధన చేసే సమయంలో విద్యార్థులు తప్పనిసరిగా పాఠ్యపుస్తకాలను ఉపయోగించాల్సి వుంటుంది. ఈ నేపథ్యంలో నేటికీ సరిపడా పాఠ్య పుస్తకాలు అందకపోవడంతో విద్యార్థులు కొంత కాలంగా ఎదురుచూస్తున్నారు. కొందరు విద్యార్థులు గత విద్యాసంవత్సరానికి సంబంది ంచిన పాత పాఠ్యపుస్తకాలతో సరిపెట్టు కుంటున్నారు. పుస్తకాల అవసరం ఉన్నందున పాత పుస్తకాలను వినియోగించక తప్పడం లేదు. పలు సబ్జెక్టులకు సంబంధించి పార్ట్-1 పుస్తకాలు రాగా పార్ట్-2 పుస్తకాలు రాలేదు. దీంతో విద్యార్థులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలల్లో ముమ్మరంగా తరగతులు జరుగు తున్నాయి. నిర్ణయించిన షెడ్యూల్, విద్యాశాఖ క్యాలెండర్ ప్రకారం సిలబస్‌లు పూర్తి చేయాల్సి వుంటుంది. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యాబోధనలో స్పీడ్ పెంచారు. ఇప్పటికే ఎఫ్ఎ-1, ఎఫ్ఎ-2 పరీక్షలు పూర్తయ్యాయి. విద్యార్థులు పొందిన మార్కులు ఆన్‌లైన్‌లో



నమోదు కూడా చేశారు. ఎస్ఎ-1 పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవు తున్నారు. అక్టోబర్ 5 నుంచి 11 వరకు ఎస్ఎ-1 పరీక్షలు నిర్వహించ నున్నారు. అక్టోబర్ 12 నుంచి 25 వరకు ప్రభుత్వం విద్యాసంస్థలకు దసరా సెలవులు ప్రకటించింది. నేటికీ సరిపడా పాఠ్యపుస్తకాలు సరఫరా చేయకపోవడం ఎంతమేరకు సమంజ సమంటున్నారు. పరిస్థి తులను చూస్తే దసరా సెలవుల అనంతరమే మిగిలిన పాఠ్యపుస్తకాలు వచ్చే అవకాశాలు కన్పిసు ్తన్నాయి. ఈలోపే ఎస్ఎ-1 పరీక్షలు పూర్తవుతాయి. అక్టోబర్ 5 నుంచి ప్రారంభమయ్యే ఎస్ఎ-1 పరీక్షలకు సంబంధించి ప్రశ్నాపత్రాల బండిల్స్ కూడా ఆయా మండలాల విద్యాశాఖాధికార్యాలయాలకు చేరినట్లు సమాచారం. జిల్లాకు కేటాయించిన పుస్తకాలు అన్ని నేటికీ రాకపోవడం శోచనీయమని విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, ఎస్ఎంసి సభ్యులు అంటున్నారు. ఈ విద్యాసంవత్సరం 5,79,090 పాఠ్యపుస్తకాలు అవసరమని అధికారులు లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటి వరకు పార్ట్-1 పాఠ్యపుస్తకాలకు సంబంధించి 4,44,170 పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పార్ట్-2కు సంబంధించి 1,34,920 పాఠ్యపుస్తకాలు లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటివరకు 93,040 పుస్త కాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇంకా రావాల్సిన పుస్తకాలు ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వం నోట్‌పుస్తకాలను కూడా ఉచితంగా విద్యార్థులకు అందచేస్తుంది. జిల్లాలో 3,27,600 నోట్‌పుస్తకాలు అవసరమని లక్ష్యంగా నిర్ణయించి అందరికీ పంపిణీ చేశారు. నోట్‌పుస్తకాల పంపిణీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోలేదు. పాఠ్యపుస్తకాల విషయంలోనే విద్యార్థులు ఇబ్బందులు పడు తున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది. మన ఊరి మన బడి మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు యూనిఫాం, వారంలో మూడు రోజులు రాగి జావ అందచేస్తున్నారు. దసరా కానుకగా ముఖ్యమంత్రి బ్రేక్‌ఫాస్ట్ పథకం కూడా అమలు చేసేందుకు నిర్ణయించారు. విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా ఎన్నో కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వం విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు మాసాలైన సరిపడా పాఠ్య పుస్తకాలు అందించకపోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి. పాఠ్యపుస్తకాల విషయంలో విద్యార్థి సంఘాల నాయకులు, జిల్లా, మండలకేంద్రాల్లో ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికపై పాఠ్యపుస్తకాలను ముద్రించి ఆ విద్యార్థులకు సరిపడా అందచేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

## సమస్యలపై జర్నలిస్టుల
# నిరసన ప్రదర్శన

హన్మకొండ,ప్రభాతవార్త




**మొదటి పేజి తరువాయి :** జర్నలిస్టుల డిమాండ్స్ డేను పురస్కరించుకుని సోమవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని పబ్లిక్ గార్డెన్‌లో టీయూడబ్ల్యూజే(ఐజేయు)హన్మకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలోజర్నలిస్టులు నిరసన ప్రద ర్శన నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్క రించుకుని నిర్వహించిన కార్యక్రమంలో దేశంలో మీడియా రక్షణ చట్టాని ్న వెంటనే అమలు చేసిమీడియా కమిషన్ ఏర్పాటు చేయా లని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలి స్టులకు రైల్వే పాసులను పునరు ద్ధరించాలని ఇళ్ల స్థలాలు అంద జేయాలని కోరారు. ఈ సంద ర్భంగా జర్నలిస్టుల నిరసన కార్యక్ర మానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస ్యం వినయ్‌భాస్కర్, కుడా చైర్మన్ సుంద ర్‌రాజ్ యాదవ్ తది తరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి, చీఫ్ విప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కా రానికి కృషిచేస్తా మన్నారు. అనంతరం హన్మ కొండ జిల్లా కలెక్టర్‌కు టియుడబ్ల్యూజే నాయకులు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ నాయకులు దాసరి కృష్ణరెడ్డి, టియుడబ్ల్యూజే(ఐజేయు)రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, వరం గల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, మాజీ అధ్యక్షులు పిన్నా శివకుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు నల్లాల బుచ్చిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ విష్ణువర్ధన్, సోమిడి అంజన్‌రావు, ఎండీ నయిం, నాయకులు బరిగెల భాస్కర్, బండి పర్వతాలు, వంగరమేష్ యాదవ్, పులికంటి రాజేందర్, దండు మోహన్, ఖాదర్ పాషా, ఎండి ఉస్మాన్, తాండూరి గోపి, శాగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ
# జయంతి వేడుకలు

*భీమదేవరపల్లి అక్టోబర్ 02 ప్రభాతవార్త:*



మండల కాంగ్రెస్ అధ్యక్షతన కొత్తకొండలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం గాంధీ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో స్వరాజ్యం ఉప్పు సత్యాగహం అహింస పోరాటం లాంటి స్ఫూర్తిదాయకమైన ఉద్యమాలతో స్వతంత్ర భారతదేశంలో సాధించడంలో కీలకపాత్ర పోషించి బాపూజీగా పేరుకు వచ్చిన మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని కొనియాడారు. బావి భారత పౌరులకు భవిష్యత్తు బంగారు బాటకు దిక్సూచిగా గాంధీ సిద్ధాంతం గాందేయవాదం తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టంపల్లి ఐలయ్య కేతిరి లక్ష్మారెడ్డి పోచంపల్లి రాజిరెడ్డి నరేందర్ గౌడ్ మంగ రామచంద్రం డబ్బా శంకర్ కొడకండ్ల సుదర్శన్ రెడ్డి పిడిశెట్టి కనకయ్య కంకల సమ్మయ్య చిటూకూరి రామచంద్రం మల్లారెడ్డి శ్రీరామోజు సమ్మయ్య మాదుగుల గోపి తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవయవదానంకు స్వచ్ఛందంగా ముందుకు రావాలి

**చెన్నారావుపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అవయత దానం చేయటానికి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ముగ్ధుంపురం సర్పంచ్ పెండ్యాల జ్యోతి ప్రభాకర్, వైద్యాధికారి సరోజలు అన్నారు. సోమవారం చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముగ్ధుంపురం పల్లె దవాఖానలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనారోగ్య సమస్యలు వచ్చినా వెంటనే స్థానిక వైద్య సిబ్బందిని కలిసి మందులు తీసుకోవాలని సూచించారు. అవయవదానం చేయటానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా అవయవదానం చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రామెల్, వైద్య సిబ్బంది



శివాజీ, వెంకట్ రెడ్డి, లింగమూర్తి, సార్య, సురేందర్, మంజుల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### కథంతొక్కిన కాంగ్రెస్

# యూత్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

- రాష్ట్రంలో ఒకే కుటుంబ పాలన కొనసాగుతుంది
- పేద ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకోవడం నా తప్పా ...?
- నియోజకవర్గ ప్రజలే నా బంధు మిత్రులు
- తుది శ్వాస ఉన్నంత వరకు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా
- పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం
- తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలి
- ఎమ్మెల్యే సీతక్క



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు ఎమ్మెల్యే సీతక్కకు కాంగ్రెస్ శ్రేణులు, యువజన నాయకులు, కార్య కర్తలు ఘన స్వాగతం పలికారు. ఐటిడిఏ కార్యాలయం నుండి కాంగ్రెస్ యువజన నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బాణా సాంచా కాలుస్తూ డప్పు చప్పుళ్లతో ఉత్సాహంగా కదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క ప్రజలకు అభివాదం చేస్తూ వారిని పలకరిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్టాండ్ సమీపంలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకే కుటుంబ పాలన కొనసాగుతుందని, తెలంగాణ వస్తే రాష్ట్రం బాగుపడుతుందనుకుంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగు పడిందని మండి పడ్డారు ప్రతి పక్షాలు సీతక్క టార్గెట్ , సీతక్క టార్గెట్ అంటున్నారని, పేదల మనిషిగా గుర్తింపు తెచ్చుకోవడం నేను చేసిన తప్పా అని ప్రశ్నించారు. కరోనా కష్ట కాలంలో వరదల సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టాలలో పాల్పంచుకోవడం తప్పా అని ప్రశ్ని ంచారు. నాది ఓట్ల బంధం కాదని, నియోజకవర్గ ప్రజలే నా బంధు మిత్రులని, మాది కుటుంబంధమని అన్నారు. బీఆర్ఎస్‌పార్టీ వారు ఓట్లు సమయంలో కన్పిస్తూ కళ్ల బొల్లి మాటలు మాట్లాడుతూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని, వారిది ఓట్ల బంధమని విమర్శించారు. ఓట్ల కోసం అధికార పార్టీ చెప్పే గారడి మాటలు ఎవరూ నమ్మవద్దని, ప్రజలు కష్ట కాలంలో ఉంటే చూడటానికి రాని వారు ఇవ్వాల ఓట్ల కోసం వస్తున్నారని ప్రశ్నించారు. నాలుగున్నరేళ్లలో నిరుద్యోగ బృతి ఊసే లేదని, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో నేను గెలిస్తే ప్రజలు గెలిచినట్లని, వారు గెలిస్తే డబ్బు గెలినట్లని అన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా సేవ చేస్తున్నాని అన్నారు. నా తుది శ్వాస ఉన్నంత వరకు నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి పాటు పడతానని అన్నారు విజయ భేరి సభలో ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలు రూ. 500 లకే గ్యాస్, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, ప్రతి నెలా రూ. 2500 వారి ఖాతాలలో జమ చేయడం, రైతులకు రూ 2 లక్షల వరకు రుణ మాఫీ, ఉచిత విద్యుత్, రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు, విద్యార్థులకు రూ. 5 లక్షల సహాయం అందిస్తామని సోనియా గాంధీ ప్రకటించారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే గిరిజన ప్రజలు అభివృద్ధి చెందుతారని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బొడ్రాయి వద్దగల గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే సీతక్క పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఎదుటగల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యమ్రంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రామిరెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు భానోత్ రవిచందర్, జిల్లా అసెంబ్లీ కో ఆర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు చిటమట రఘు, జిల్లా అధికార ( పతినిధి ముక్కెర లాలయ్య, ఎంపిటిసి గుడ్ల శ్రీలత దేవేందర్, మైనార్టీ సెల్ ఆయూబ్‌ఖాన్, జిల్లానాయకులు ఖలీల్ ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్ కుమార్, మండల యూత్ అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, ఎలగందుల మాధవ్, కన్నాయిగూడెం మండల పార్టీ అధ్యక్షులు అప్సర్ పాషా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి దివ్యాంగుడికి ప్రభుత్వం చేయూత

**చెన్నారావుపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త**



ఎలాంటి తారతమ్య భేదాలు లేకుండా ప్రభుత్వం ప్రతి వికలాంగుడికి చేయూత అందిస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు తడుక అనిల్ కుమార్‌కు సోమవారం ట్రై సైకిల్స్‌ను అందించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు రఫీ, జిల్లా రైతు కో ఆర్డినేటర్ తూటి శ్రీనివాస్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం ఫించన్లు, మూడు చక్రాల వాహనాలు, ట్రై సైకిల్స్ అందజేస్తూ వారిని ఎంతగానో ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుండే మల్లయ్య, ఎంపీటీసీ దరవత్ శ్రీను, ఉప సర్పంచ్ మాధవి, కార్యదర్శి రాజేందర్, వార్డు సభ్యులు బండి ఉపేందర్, సురేందర్, మహేందర్ రెడ్డి, మరాఠీ నర్సయ్య, పరకాల రాజన్న, దేవ్ సింగ్, అంగన్వాడీలు, మహిళ సమైక్య సిఏలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాత ముగ్ధుంపురంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**చెన్నారావుపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో సోమవారం సిసి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి కాలనీలా అభివృద్ధి కోసం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల సదయ్య, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సయ్యద్ బషీర్, సుంకరి మమత, నాంపల్లి వీరయ్య, రాజు, సదిరం రాజు, సమ్మయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## వెదురు బొంగు తరలిస్తున్న డీసీఎం సీజ్



**కొత్తగూడ అక్టోబర్ 2 ప్రభాతవార్త**

గంగారం మండలంలోని కర్ణగండి అటవి ప్రాంతంలో నుండి అక్రమంగా టీఎస్ 05 యుబి 2074 గల డీసీఎం వాహనంలో సుమారు 2 లక్షల విలువగల పచ్చి వెదురు బొంగును జక్కుల వెంకన్న అనే వ్యక్తి ఫారెస్టు అధికారుల కళ్ళుకప్పి ఆదివారం రాత్రి తరలిస్తుండగా ముస్మీ గ్రామ శివారంకు రాగానే సెక్షన్ అధికారి రాజేష్ సమాచారంతో బీట్ అధికారి రాకేష్, బేస్ క్యాంపు సిబ్బంది బంగారు నితిన్, పుల్సం మోహన్, సతీష్‌వర్మ కలిసి డీసీఎంను పట్టుకుని కొత్తగూడ రేంజ్ కార్యాలయంకు సోమవారం తెల్లవారు జామున తలించారని కొత్తగూడ మండల అటవి శాఖ అధికారి వజహత్ తెలిపారు.

## గృహలక్ష్మిపై గ్రామస్తుల ఆగ్రహం

### ఉప్పరపల్లిలో వాడివేడిగా గ్రామసభ

**కేసముద్రం రూరల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ సారయ్య ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గృహలక్ష్మి పథకం అర్హులకు ఇవ్వలేదంటూ గ్రామపంచాయతీ వద్ద గ్రామస్థులు ఆందోళనకు దిగారు. ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల ఇవ్వాలని గొప్ప సంకల్పంతో సిఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెడితే అధికార పార్టీ నాయకులు కొంతమంది దానిని పక్కదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే చేసింది మేము కాదని అధికారులు చెప్పడం ఆస్యాస్పదంగా ఉందన్నారు. సర్వే అధికారులు చేస్తే ఎంపిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేశారా అని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం కళ్ల తెరిచి అర్హులైన వారికే గృహలక్ష్మి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, ఉప్పలయ్య, రాగయ్య, హైమ, రాంబాబు, వెంకన్న, ఉపేందర్, జంపయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆర్మీ జవాన్‌కు ఘన స్వాగతం



**చెన్నారావుపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

రిటైర్డ్ ఆర్మీ జవాన్‌కు మండల కేంద్రంలో సోమవారం ఘన స్వాగతం పలికారు. చెన్నారవుపేట గ్రామానికి చెందిన మంగ అనసూర్య శ్రీను దంపతుల కుమారుడు మంగ రాజు ఆర్మీలో 17 సంవత్సరాల సర్వీసును పూర్తి చేసుకున్నారు. ఈ మేరకు పదవి విరమణ పొందిన రాజు చెన్నారావుపేటకు రావడంతో కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు స్వాగతించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సిద్ధ జనార్ధన్, బండి ఉపేందర్, ఎదురుబోయిన వీరేంద్రనాథ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సత్యగ్రహ దీక్షకు మద్దతుగా నిరసన

**ఖానాపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు భువనేశ్వరిల సత్యగ్రహ దీక్షకు మద్దతుగా మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి శ్రేణులు ఒక రోజు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో వేములపల్లి సూర్య ప్రకాష్ రావు, సురేష్, గొల్లపుడి సుబ్బారావు, పూర్ణచందర్ రావు, చలసాని రాము, కిరణ్, వెంకటేశ్వర్లుతో పాటు తదితరులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**కాటారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహ ఏర్పాటు కోసం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ హాజరై భూమి పూజల నిర్వహించారు. అదేవిధంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు అనంతుల రమేష్ బాబు, కలికోట శ్రీనివాస్, అల్లాడి శ్రీనివాస్, చిట్టూరి శ్రీనివాస్, మద్ది మూర్తి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం ఎస్ఐ ఎం.అభినవ్, కాటారం సర్పంచ్ తోట రాధమ్మ, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**కాటారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. గాంధీ చూపిన మార్గంలో నడువాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వొన్న వంశవర్ధన్ రావు, శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అంగోతు సుగుణ, ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మహేష్ రవీందర్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమల రాజు, కొట్టె ప్రభాకర్, చీర్ల తిరుపతి రెడ్డి, సురేందర్ రెడ్డి, శశి, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య ఉప కేంద్రం పనులను ప్రారంభించిన సర్పంచ్



**కాటారం(పలిమెల), అక్టోబర్ 2, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల గ్రామ పంచాయతీలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పనులను సోమవారం పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి టెంకాయ కొట్టి ప్రారంభింపజేశారు. కార్యక్రమంలో ఏఈ నితిన్ కుమార్, కార్యదర్శి శ్రీధర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందేర రాజేందర్, యువ నాయకులు సురేష్, సారయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని గాంధీ చిత్రపటానికి ఆశాల వినతి



**కాటారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్‌లు నిరవధిక సమ్మె చేపడుతున్న ప్రభుత్వ యంత్రాంగంలో ఛలనం లేదని ఆశా వర్కర్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మండలంలోని ఆశా వర్కర్‌లు కాటారం మండలకేంద్రంలో తమ న్యాయపరమైన సమస్యలను ప్రభుత్వం కండ్లు తెరిచి పరిష్కరించాలని నిరసిస్తూ గాంధీ చిత్రపటానికి వినతిని అందించి నిరసించారు. ఈకార్యక్రమంలో మండలంలోని ఆశా వర్కర్‌లు రాజేశ్వరి, లత, సమ్మక్క, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**కాటారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బిజేపి మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, స్వీట్లు పంపిణీ చేశారు. మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం పాటుపడాలని సూచించారు. ఈకార్యక్రమంలో బిజేపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, బిజేపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, మండల కార్యదర్శి బొంతల రవీందర్, బూత్ అధ్యక్షులు మంత్రి సునీల్, మల్హార్ మండల ఓబిసీ మోర్చా అధ్యక్షులు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికారమే మన లక్ష్యం

**-గుండాల మదన్ కుమార్**



**నల్లబెల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

ఓటు మనదే సీటు మనదే బహుజన రాజ్యాధికారమే మన లక్ష్యంగా ముందుకు సాగాలని బిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ గుండాల మదన్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని నందిగామ రేలకుంట లింకలపల్లి నల్లబెల్లి మండల కేంద్రంలోని ఇంటింటికి ప్రజా ఆశీర్వాద యాత్ర గడపగడపకు బిఎస్పి అనే నినాదంతో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు ఇవ్వండి నోటు ఇవ్వండి అంటూ చందాల రూపంలో ప్రజలను ఆశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేమెంతో మాకంత అధికారం దక్కాల్సిందే పెట్టుబడి దారి ఆధిపత్య పాలనకు చర్మ గీతం పాడాల్సిందే అని ఆయన పేర్కొన్నారు. కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల బహుజనుల రాజకీయ భాగస్వామ్యంతో సామాజిక తెలంగాణ నిర్మిస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ గద్దెనెక్కి ఆంధ్ర పాలకులను తలదన్నే విధంగా నయవంచన చేస్తున్నాడని ఆయన ఆయన దుయ్యబట్టారు. 1200 మంది తెలంగాణ ఉద్యమకారుల బలిదానంతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని తన కుటుంబ నీ సుస్తరం చేస్తున్నాడని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రజలు ఈ మోసపూరిత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దదింపి బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజనుల పార్టీ అయినా బిఎస్పీని ఆశీర్వదించి ఆర్ఎస్ ప్రవీణ్ నాయకత్వాన్ని బలపరిచి సమన్యాయం పొందే విధంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. వీరి వెంట జిల్లా స్థాయి నియోజకవర్గ స్థాయి మండల స్థాయి నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఎమ్మార్ 31వ వార్షికోత్సవ వేడుకలు



**మల్హార్‌రావు, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ఓసీలో బొగ్గుని క్షేపాలు వెలికి తీస్తున్న ఏఎమ్మార్ కంపెనీ 31వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కాపురం గ్రామంలోని క్యాంప్ కార్యాలయంలో గల సాయిబాబా మందిరంలో పలు ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలను ఏఎమ్మార్ వైస్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..కార్మికుల రక్షణ తమ ధ్యేయమని, ఓసీపీలో పని చేసే కార్మికులు, ఉద్యోగులు, అధికారులు అందరూ బాగుండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో మైన్ మేనేజర్ కేఎస్ఎన్ మూర్తి, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, హెచ్‌ఆర్ డీజిఎం రవి కుమార్, అధిక సంఖ్యలో అధికారులు, కార్మికులు, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**మల్హార్‌రావు, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లలో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సోమ వారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ సమీపంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాంటలో గాంధీజీ వినూత్నమైన మార్గాన్ని ఎంచుకున్నారని సత్యం, అహింస అనే వాటిని ఆయుధాలుగా చేసుకొని భారత దేశానికి స్వాతంత్ర్యం సాధించరన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చింతల పల్లి మల్హార్‌రావు, ఎంపిడిఓ నరసింహమూర్తి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, కాంగ్రెస్, బిజేపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కేవిపిఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-జెండా ఆవిష్కరించిన**

**జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్**

**కాటారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలో కుల వివక్ష వ్యతిరేఖ పోరాట సంఘం 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాసీపేట కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూతనంగా నిర్మించిన కేవిపిఎస్ జండా గద్దె వద్ద జెండాను జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ ఆవిష్కరించారు. ఈకార్య క్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్,, కేవిపిఎస్ మండల బాధ్యులు చిట్యాల చందు, రాజన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ట్రైబల్ యూనివర్శిటీని ప్రారంభించాలి

**రాయపర్తి, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

గిరిజన శక్తి పోరాట ఫలితంగానే తెలంగాణ లోని ములుగు జిల్లాలో ట్రైబల్ యూనివర్శిటీని ప్రారంభించాలని ఆదివారం మహబూబ్‌నగర్ సభలో ప్రధాన మంత్రి మోడీ ప్రకటన చేయడం హర్షణీయమని గిరిజన శక్తి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ భూక్యా రాజారాం నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అది గిరిజన శక్తి పోరాట ఫలితమే అని,రాష్ట్రంలో ట్రైబల్ యూని వర్శిటీ గురించి పోరాడిన ఏకైక సంఘం గిరిజన శక్తి అని వారు అన్నారు.గిరిజన యూనివర్శిటీ సాధించిన విజయాన్ని పురస్కరించుకొని గిరిజన శక్తి నయకులు వీరు నాయక్ ఆధ్వర్యంలో సోమ వారం మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో రాజారాం నాయక్‌కు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ట్రైబల్ యూనివర్శిటీ సాధించడంలో రాజారాం నాయక్ చేసిన పోరాటం మరువల ేనిదని, వారు రాసిన వ్యాసాలు ఎంతో మందికి చైతన్యం కలిగించాయి అని,రాష్ట్ర స్థాయిలో వారు నిర్వహించిన సదస్సులు రౌండ్ టేబుల్ సమావేశాలు గల్లీ నుండి ఢీల్లి వరకు వారు చేసిన పోరాటం ఫలితంగానే ప్రధాన మంత్రి ట్రైబల్ యూనివర్శిటీ ప్రకటించడం జరిగిందని వారు అన్నారు. రాజారాం నాయక్ పోరాటం గిరిజన సమాజానికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా



రాజారాం నాయక్‌ను మిత్రులు అభినందించారు. పన్యానాయక్ తండా గ్రామపార్టీ అధ్యక్షులు భూక్యా లకుపతి నాయక్, ఉపాధ్యక్షులు భూక్య యాకుబ్‌చ భూక్యా శ్రీను నాయక్, మూడవత్ బాలాజీ నాయక్, బాదావత్ శివ, భూక్యా వెంకన్న, గిరిజన శక్తి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ ఉపేందర్ నాయక్ పాల్గొన్నారు.

# మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**పర్వతగిరి, అక్టోబర్ 2, ప్రభాతవర్త**



పర్వతగిరి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం గురించి సర్పంచ్ చింతపట్ల మాల తి సోమేశ్వర్ రావు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, ప్లాస్టిక్ కారన్,వస్తువులను వాడడం తగ్గించాలి అని చేతి కాటన్ సంచులను వాడాలి అని,ప్రతి ఇంటికి ఇంకుడు గుంతులకు వర్షపు నీటిని మల్లించి భూగర్భజాలలను పెంచాలి అని, మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను మొక్కలను పెంచాలి అన్నారు.ఏఎన్ఎం సామ్రాజ్యం మాట్లాడుతూ ప్రతి మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్వతగిరి నందు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వ హిస్తారు.అందరూ ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్, వార్డు సభ్యులు నాగుల బాబు, అక్కల రేణుక, పర్వతగిరి ఆశ వర్కర్స్, గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రజలుపాల్గొన్నారు.

# విద్యార్థి నాయకుల అరెస్టును ఖండించిన కేయూ జాక్ నాయకులు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 2 ప్రభాతవార్త :**

కేయూ పీహెచ్‌డీ ఫలితాల్లో ప్రతిభగల విద్యా ర్థులనుపక్కన పెట్టి హోల్‌సేల్‌గా పీహెచ్‌డీలు అమ్ముకున్న కేయూ వీసీ, రిజిస్ట్రార్‌లను బర్తరఫ్ చేయాలని గత 26రోజుల నుంచి విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో శాంతిదీక్షలు చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం నిరసిస్తూ కేయూ వీసీ అవినీతి ఆధారాతో బయటపెట్టిన పత్రాలను వరంగల్ సీపీకి ఇచ్చి కేసు నమోదు చేయాలని చెప్పినా చేయకపోవడం వలన గాంధీ జయంతి రోజు న్యాయం కోసం గాంధీ విగ్రహం ముందు శాంతియుతంగా నష్టపోయిన విద్యార్థులు ఆత్మార్పణ చేసుకుందాం అంటే భగ్నం చేసి పోలీసులు అరెస్టు చేయడాన్ని కేయూ విద్యార్థి జేఏసీ తీవ్రంగా ఖండించారు. అరెస్టు అయిన విద్యార్థులు ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వారి దీక్షలు కనిపించడం లేదా పోలీసులు కేయూ వీసీ, రిజిస్ట్రార్‌లకు రక్షణగా ఉంటున్నారు తప్ప విద్యార్థుల అక్రమ అరెస్టులు నిరసిసూనత నీల్లు, అన్నం ముట్టకుండా ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌లో దీక్ష చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ప్రతిభ గల విద్యార్థులకు న్యాయం చేయాలని, అవినీతి వీసీ రమేష్, రిజిస్ట్రార్ శ్రీనివాసరావులపై కేసునమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించకుంటే జరుగబోయే పరిణామాలకు పూర్తిబాధ్యత కేయూ వీసీ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలే బాధ్యత వహించాలని హెచ్చరించారు. అరెస్టు అయిన విద్యార్థి సం ఘాల నేతలు మాచర్ల రాంబాబు, ఎండి. పాషా, అంకిల్ల అరెగంటి నాగరాజు, బొట్ల మనోహర్, కేతపాక ప్రసాద్, కాయిత నాగరాజు, రమేష్



ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్నారని, అదే విధంగా అంబాల కిరణ్, నిమ్మల రాజేష్, గట్టు ప్రశాంత్, విజయ్, భార్గవ్‌లు హన్మకొండ పోలీస్‌స్టేషన్‌లో ఉన్నట్లు తెలిపారు. అరెస్టు అయిన విద్యార్థులను టీజీవీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్‌కుమార్, గిరిజన శక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజునాయక్, జాక్ వ్యవ స్థాపక సభ్యులు డా.మంద వీరస్వామి, వివిధ రాజకీయ ప్రజాసంఘాల నేతలు పరామ ర్శించారు.

## కాంట్రాక్టు అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని విధులు బహిష్కరించి నిరసన



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 2 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రం లోని 12 విశ్వవిద్యాల యాలలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని ఎనిమిదవ రోజు సోమవారం కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు తమ విధులను బహిష్కరించి యూనివర్శిటీ పరిపాలన భవనం ముందు టెంట్ వేసుకుని నిరసన వ్యక్తంచేయడం జరిగింది. ఈ ధర్నా నుద్దేశించి తెలంగాణ ఆల్ యూని వర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ వర్కింగ్ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ నాగయ్య, డాక్టర్ మధుకర్‌రావు,డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డా.దామెర భిక్షపతి, డాక్టర్ అనిల్‌కుమార్, మంజుల, డా.కల్పన, రాజన్‌బాబు, డాక్టర్ మధుశ్రీ డాక్టర్ విజయ్‌కుమార్, గాదె కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అహింస-చర్చల ద్వారా సమస్యల పరిష్కారం

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 2 ప్రభాతవార్త :**

అహింస-చర్చల ద్వారా సమస్యల పరిష్కారం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం పరిపాలన భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ నాయకులు మహాత్మాగాంధీ జయంతి, లాల్‌బహుదూర్‌శాస్త్రీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథిగా విచ్చేసి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగ ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతూ ఎటువంటి సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చునని అన్నారు. అదేవిధంగా గొప్ప నిబద్దత విలువలు కలిగిన మహనీయుడు లాల్‌బహదూర్ శాస్త్రీ అన్నారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి అవసరం అన్నారు. కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## గాంధీజీ,లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళి

**హన మ్మకొండ,ప్రభాతవార్త**



హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, భారత దేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను పురస్కరించుకుని సోమ వారం వారి చిత్రపటాలకు హన మ్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ మహాత్మాగాంధీ భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి మార్గదర్శ కత్వం వహించిన గొప్ప నాయకుడని కొని యాడారు. అహింసా యుత మార్గంలోనే ఆయన సూర్యుడు అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడ ׳గడలాడించారన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి బలమైన దేశాన్ని నిర్మించడానికి స్తంబాలుగా స్వీయ పోషణ,స్వావలంబన ఆవశ్యకతను గుర్తింస్తూ జై జవాన్,జై కిసాన్ నినాదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చాడు. తీవ్రమైన ఆహార కొరతను అధిగమించడానికి దీర్ఘకాలిక వ్యూ హాన్ని రూపొ ందించాలని శాస్త్రినిపుణులను కోరారు.కార్యక్రమంలో వర్దన్నపేట నియో జకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్,కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఐఎన్‌టియు చైర్మన్ కూర వెంకట్,జిల్లా ఓబిసి డాపార్మెంట్ చైర్మన్ బొమ్మతి విక్రమ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారి జనార్దన్‌గౌడ్,ఎదులాపురం లక్ష్మణ్ , మంద రాకేష్, ఎర్ర మహేందర్,డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్,శివాజీ,కొండా నాగరాజు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన మద్యాహ్న భోజన కార్మికులు

**హన్మకొండ,ప్రభాతవార్త**



గాంధీజీ కలలు కన్న సమాజంలో మద్యాహ్న భోజన కార్మికులు వెట్టి చాకిరి చేస్తూ వంట కార్మికుల శ్రమ దోపిడికి గురువుతున్నారు.సోమవారం భోజన కార్మికుల 13వ రోజు సమ్మె సందర్భంగా హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లోని గాంధీ విగ్రహం వద్ద ధర్మల రామూర్తి అధ్యక్షతన కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తోట బిక్షపతి హాజరై మాట్లాడారు. మద్యాహ్న భోజన కార్మికులను బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వారి హక్కులను హరించి వేస్తూ వారికి ఇవ్వాల్సిన జిల్లాలకు ఉన్న బకాయి బిల్లులు వెంటనే మంజూరు చేయాలన్నారు. పెంచిన వేత నాలను తక్షణమే అమలు చేయాలని నిత్యవసర వస్తువులను గ్యాస్ కోడిగుడ్లను ప్రభుత్వమేఇవ్వాలని కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించే వరకు ఈ పోరాటం ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో గడ్డం లలిత, బొంకూరి ఐలయ్య, పూజారి అమృతయ, వాస్కుల ఇందిరా, దామెర కవిత, వైనాల విజయ, లాగా విజయ మాలోతు రాజమ్మ, జన్నుగాని లక్ష్మి, మామిడి రాధమ్మ పాల్గొన్నారు.



## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**రాయపర్తి, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రజా కార్యాలయంలో సోమవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ చిత్రపటానికి జడ్పిటీసీ రంగు కుమార్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ

# ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు







**నర్సంపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

జాతిపిత, మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఘన నివాళులర్పించారు. సత్యాగ్రహమే ఆయుధంగా, అహింస మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు మన జాతిపిత, మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 154వ జయంతి సందర్భంగా సోమవారం నర్సంపేట పట్టణంలోని వారి విగ్రహానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి, జాతి సమైక్యత కొరకు వారు పోషించిన ప్రధాన పాత్ర తీరును ఈ సందర్భంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్, మున్సిపల్ చైర్ పర్సన్, కమీషనర్, ఓడిసిఎంఎస్ చైర్మన్, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాధ్యులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పట్టణ యువజన అధ్యక్షులు, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు, నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

జాతిపిత మహాత్మ గాంధీ కళలు, ఆశయలు నెరవేర్చడం కాంరగెస్ పార్టీతోనే సాధ్యమని, గాంధీ చెప్పిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని, ప్రతి కార్యకర్త ఇందుకు నడుంబిగించాలని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మ గాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని నర్సంపేట పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ విగ్రహంకు ఎపూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు పెండె రామానంద్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ అహింస మార్గంలోనే భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాందించిన మహోన్నత వ్యక్తి మహాత్మ గాందీ అని, ప్రపంచ దేశాల్లో నేటికీ కీర్తించబడుతున్న వ్యక్తి బాపూజీ అని అలాంటి వ్యక్తి మార్గదర్శకత్వంలో నిర్మించబడ్డ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, మాదాసి రవి, మెరుగు సాంబయ్య, మహమ్మద్ మసూద్, ముత్తినేని వెంకన్న, నాడెం నగేష్, కంచర్ల వెంకన్న, పంబి వంశీ, కొలువుల వెంకటేశ్వర్లు, మోటార్ రవి, నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, దారంగుల కొమురయ్య, జన్ను మురళీ, లక్కార్స్ రమేష్, పొన్నం నరసింహారెడ్డి, గిరగాని రమేష్, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీరామోజు మురళీ, డిస్ బాబా, రామగోని శ్రీనివాస్, కోయ శ్రీనివాస్, పెద్దపల్లి శ్రీనివాస్, కోల చరణ్, చెన్నారపు మహేందర్, దేశి లక్ష్మి, దేశి సాయి పటేల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో....

జాతిపిత మహాత్మ గాంధీ 154వ జయంతిని పురస్కరించుకుని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసినివాళులు అర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, సర్పంచ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, మాజీ ఎంపీటీసీ బిళ్ళ ఇంద్రసేన రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దిన్, మాజీ సర్పంచ్ బండి బాలరాజు, రాంచందర్, రవి నాయక్, నాయకులు జోరు వీరయ్య, చేవ్వ వెంకన్న, కూస సుదర్శన్, బాదావత్ వీరు నాయక్, బాలు నాయక్, జెపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లక్క రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

### దుగ్గొండిలో.....

మహాత్మ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, ఎంపీవో కృష్ణ ప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మహాత్మగాందీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీజి ఆలోజన యావత్ ప్రపంచానికి స్పూర్తిదాయకంగా నిలిచాయాన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్ వీరన్న నాయక్, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని మందపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మినారాయణ మాట్లాడుతూ బాపూజీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేశారన్నారు. అనంతరం విద్యార్థులు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఏఈ హరిదాస్యం వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి, పాఠశాల చైర్మన్ ఎసిక నిరోష, అంగన్‌వాడీ టీచర్ గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని తిమ్మంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోడెం విద్యాసాగర్, ఉప సర్పంచ్ కత్తి యాకాంబ్రం, వార్డు నెంబర్ తెప్పా శంకర్, అంగన్‌వాడీ టీచర్ అరుణా, పంచాయతీ కార్యదర్శి రమేష్, సీఏ రడం కవిత, భీరం ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, నాగేల్లి సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

### నల్లబెల్లిలో...

జాతిపిత మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో వివిధ సంఘాలు వివిధ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఆ మహాత్ముని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించడంతోపాటు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో పాటు ఆర్యవైశ్య సంఘం నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడంతో పాటు బస్టాండ్ కూడలిలో ప్రయాణికులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో....

నెక్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో మహాత్మ గాందీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్ మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ ప్రదాన కార్యదర్శి రాచకొండ రఘు, సీనియర్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, కుసుమ చెన్న కేశవులు, కొల్లి వెంకట సుబ్బారెడ్డి, ఎడ్ల కిష్టయ్య, గంటుపల్లి ప్రభాకర్, కక్కేర్ల నాగయ్య, సముద్రాల కనకయ్య, బండి శివ, రావుల మహిపాల్ రెడ్డి, సింగం ప్రశాంత్, ఈదునూరి దిలీప్, పొలిశెట్టి భానుప్రకాస్, వెంకన్న, రామారపు రాము, సంగని వెంకన్న, ఈదునూరి ప్రభాకర్, బెజ్జంకి వెంకన్న, రేగుల ఐలయ్య, వడ్డే సూర్యనారాయణ, పేరాల ఉపేందర్, జన్ను రవి, మౌటం కృష్ణంరాజు, వడ్డే సంతోష్, ఈదునూరి శివాజీ, మాదారపు చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్‌లో నేడు జరిగే గర్జన సభ జయప్రదం చేయండి

**-మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్**

**నర్సంపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

నిర్మల్‌లో నేడు జరిగే మోకుదెబ్బ జన గర్జన సభను గౌడ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు డివిజన్ హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ ఆధ్వర్యంలో నిర్మల్‌లో నిర్వహించే 3వ రాష్ట్ర మహాసభ గోడ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గౌడ కులస్తుల అగ్ర భాగాన నిలిచారన్నారు. తెలంగాణా రాష్ట్రం వచ్చాక కేసీఆర్ ప్రభుత్వం గౌడ కులస్థులను విస్మరించిందని అన్నారు. చట్ట సభలలో కుల దామాషా ప్రకారం గౌడ సామాజిక వర్గానికి సరైన న్యాయం జరుగలేదన్నారు. రాష్ట్ర జనాభాలో కుల దమాషా ప్రకారం వాటా కొరకు మోకుదెబ్బ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని ఆర్కె కన్వెన్షన్ హాల్‌లో అక్టోబర్3న జన గర్జన సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామం నుండి గౌడ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సత్తా



ప్రభుత్వానికి చాటి చెప్పాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకన్న గౌడ్, రాష్ట్ర నాయకులు దొంతి సంతోష్ గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జూలూరి హరిప్రసాద్‌గౌడ్, వడ్లకొండ రాజ్‌కుమార్ గౌడ్, గోపగాని శోభన్ గౌడ్, జూలూరి నరేష్ గౌడ్, మెరుగు గంగాధర్ గౌడ్, ధూపటి సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నెక్కొండ, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన బర్రె అజయ్, కన్నెబోయిన రాజు, రాళ్లబండి మురళీ, ముసుకే సురేష్, ఏడ సాంబరాజు, అబ్బురబోయిన శరత్, కావడి రాకేష్, ఏడ రాజేష్, చింతల కుమార్, జాటోతు వెంకన్నలతో పాటు కాంగ్రెస్ పార్టీ నుండి 10 కుటుంబాలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అపర్ణ, స్థానిక సర్పంచ్ గాడుదుల కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ యాదవ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధలుగా మిగిలిన చిన్నారులకు అండగా నిలిచిన పెగళ్ళపాటి లక్ష్మినారాయణ



**నర్సంపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మిగిలిన చిన్నారులకు పెగళ్ళపాటి లక్ష్మినారాయణ అండగా నిలిచారు. నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలో ఇద్దరు పిల్లలుతల్లిదండ్రులను కోల్పోయి అనాధలైన విషాధ సంఘటన నెలకొంది. మహేశ్వరానికి చెందిన బండి సురేష్-మానస దంపతులకు సుస్వర(12), అభిరామ్(10) ఇద్దరు పిల్లలు ఉన్నారు. తండ్రి సురేష్ కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో చనిపోగా, తల్లి మానస పాము కాటుతో వారం రోజుల క్రితం మరణించారు. ఈ సంఘటనతో ఆ ఇద్దరు పిల్లలు అనాధలుగా మిగిలి, కడు దయనీయ స్థితిలో ఉన్న విషయాన్ని తెలుసుకున్న గీసుకొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మినారాయణ మానవత్వంతో స్పందించి, ఆ పిల్లలకు రూ.5000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరివెంట మందపల్లి పాఠశాల హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి, ఉపాధ్యాయులు పసుల శివన్నారాయణ, స్థానికులు దార రాజేందర్, రాంరాజ్, సతీష్, అశోక్, గొల్ల స్వామి, దండె రాజు, పత్తెపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**చెన్నారావుపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడిచినప్పుడు దేశం అభివృద్ధి చెందుతుందని కరీంనగర్ అధ్యక్ష మండల బిషపమ్మ రెవ డాక్టర్ ప్రిస్కిల్లా రూబెన్ మార్క్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో వరంగల్ గ్రూప్ యూత్ రిట్రీట్, కాంపిటీషన్ ప్రోగ్రాం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అధ్యాత్మిక చింతనలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ గ్రూప్ చైర్మన్ రెవ అర్ సుప్రియ సర్వేష్, ప్రొఫెసర్ రెవ కృపా విక్టర్ పాల్, పాస్ట్రేట్ చైర్మన్ రెవ సహోదర్, వరంగల్ గ్రూప్ సెక్రెటరీ ఆకుల అశోక్ గౌడ్, వరంగల్ గ్రూప్ యూత్ సెక్రెటరీ టి అషేర్, పాస్ట్రేట్ సెక్రెటరీ గోపు శ్రీనివాస్ రెడ్డి, యూత్ సెక్రెటరీ గట్ల హానోక్, ట్రెజరర్ సెంకేశి రంజిత్, ప్రభాకర్, మర్రి రమేష్, మువతి యువకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

**◯బిఆర్ఎస్‌లోకి పొట్లాపూర్ సర్పంచ్, వార్డు సభ్యులు ◯గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నాగజ్యోతి ◯కేసిఆర్ సంక్షేమ పథకాలు ప్రజలను ఆకర్షించి చేరుతున్నారు ◯ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి**



**ములుగు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రేస్ పార్టీ నుండి కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికల కార్యక్రమానికి ములుగు జడ్పీ చైర్మన్, బడే నాగజో ్యతి, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌ల సమక్షంలో సుమారు 200 మంది చేరినట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే పొట్లాపూర్ సర్పంచ్‌తో పాటు ఐదుగురు వార్డు సభ్యులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఎమ్మెల్యే సీతక్క ముఖ్య అనుచరులకు బడే నాగజ్యోతి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్ట్ీ అభ్యర్థి బడే నాగజ్యోతి మాట్లాడుతూ మాజీ సర్పంచ్ మద్ది రజిత సంపత్, ముఖ్య నాయకులు గత 20 సంవత్సరాల నుండి కాంగ్రేస్ పార్టీకి సేవ చేస్తున్నారని, కేసిఆర్ పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రా ష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గొల్ల కుర్మలకు గొర్రెల పంపిణీ, పేదింటి ఆడపిల్ల పెళ్లికి ఇస్తున్న కళ్యాణలక్ష్మీ, రైతు బంధు, రైతు బీమా తదితర పథకాలు పేదల అభివృద్ధికి తోడ్పాడుతునా ్నయని పేర్కొన్నారు. కేసిఆర్ ములుగు నియోజకవర్గంలో నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిపారని, ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని నాగజ్యోతి కోరారు. కాం గ్రేస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను తిరుగుతున్నారని వారి మాటలు నమ్మవద్దని ఆమే తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగా కాంగ్రేస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిన వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకు తీరుతామని తెలిపారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో మద్ది రాజేందర్, కొమురవెల్లి, కోడూరి సతీష్, యువరాజ్, రమేష్, జెట్టి బిక్షపతి, గుండెబోయిన చిన్న రాజన్న, నాగరాజు, రాజన్న, నగరబోయిన సదయ ్య, రమేష్, ధర్మారావు, సాంబమూర్తి, అప్పని సంతోష్, కట్టక్క, బత్తుల సుజాత, గండ్రకోట కవిత, పండుగ సంధ్య, సమ్మయ్య, సరిత, వసంత, సరోజన, కళావతి, కావటి రాజేందర్, నూనేటి రమ, కన్నెబోయిన రాజన్న, సారయ్య, గండ్రకోట అశోక్, ఐలయ్య తదితరులు చేరగా, బిజెపి పార్టీ నుండి జగ్గన్నపేట మాజీ సర్పంచ్ జేరిపోతుల బుచ్చయ్యను నాగజ్యోతి గులాబీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. అలాగే పొట్లాపూర్ గ్రామ సర్పంచ్ కుమ్మతి లతా అంకిరెడ్డి, 1వ వార్డు సభ్యులు ధనుసరి సమ్మక్క, 3వ వార్డు సభ్యులు పాలడుగుల రాకేష్, 4వ వార్డు సభ్యులు లావుడియా యుగెందర్, 5వ వార్డు సభ్యురాలు కన్నెబోయిన సాంబలక్ష్మీ, 6వ వార్డు సభ్యులు పాలడుగు మురళిలు కాంగ్రేస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చందూలాల్ కుమారుడు అజ్మీర ధరంసింగ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, నాయకులు ఆదిరెడ్డి, బుల్లెట్ ఓదెలు, బైకాని సాగర్, సానికొమ్ము దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## అహింసా ఆయుధంతో స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీ

**జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి**



**ములుగు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :**
జాతిపిత మహాత్మగాంధీ అహింసా అనే ఆయుధంతో దేశానికి స్వా తంత్ర్యం తెచ్చారని ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. జడ్పీ కార్యాలయంలో ఆమెతో పాటు రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌తో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపిన మహనీయుడు గాంధీజీ అని ఆమె కొనియాడారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన గొప్ప వ్యక్తి అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, సకినాల శశికాంత్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు సాయికుమార్, మేరుగు సంతోష్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయు ఆధ్వర్యంలో గాంధీ, శాస్త్రీల జయంతి వేడుకలు



**ములుగు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా కేంద్రంలో ఎస్టీయు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మ గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రీ జయంతి వేడుక లను జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధు సూదన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. గాంధీజీ, శాస్త్రీజీ ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస మార్గం ద్వారా భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచిన గొప్ప వ్యక్తి మహాత్మగాంధీ అని అన్నారు. అలాగే లాల్ బహుదూర్ శాస్త్రి సైతం స్వాతంత్ర్య ఉద్యమంలో చాలా చురుకుగా పాల్గొన్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్, ఆర్థిక కార్యదర్శి ఇనుగాల సూర్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బండారు జగదీష్, మూడ్ కసన్ సింగ్, మండల కార్యవర్గ సభ్యులు పాడియా రవి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని స్ఫూర్తితో పయనించాలి

**సిఐ బండారి కుమార్**

**వెంకటాపురం(నూగూరు), అక్టోబర్02, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని స్దానిక పోలీస్‌స్టేషన్ అవరణలో సోమవారం నాడు గాంధీ జయంతి పురస్కరించుకోని వేడుకలు ఘనంగా నిర ్వహించారు గాందీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు ఈసందర్భంగా సిఐ బండారి కుమార్ మాట్లాడుతూ మహత్మగాంధీ చూపిన మార్గాల్లో పయనించి ముందుకు నడవలని శాంతియుత మార్గం ద్వారానే ఏదైన సాధించవచ్చు అని గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించారు అన్నారు ఈకార్యక్రమంలో ఎస్సై అశోక్, స్దానిక పోలీస్ సిబ్బందితోపాటు సీఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గోన్నారు.



## వెలసిన మాకోద్దు మవోయిస్ట్ కరపత్రాలు

**అదివాసీ, గిరిజన సంఘాల ఐక్యవేధిక పేరిట ఉన్న కరపత్రాలు**



**వెంకటాపురం(నూగూరు), అక్టోబర్02, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పాత్రాపురం, పాలెం, వీరభద్రవరం, ఇప్పగూడెం గ్రామాల సమీపంలో ప్రధాన రహదారి వెంబడి సోమవారం నాడు మవో యిస్టులకు వ్యతిరేఖంగా కరపత్రాలు వెలిశాయి, అదివాసీ, గిరిజన సంఘాల ఐక్య వేధిక పేరిట ఉన్న ఈకరపత్రాల్లో మవోయిస్టు నాయకుల్లారా మారు మూల అమయక అదివాసీ ప్రజలను అడ్డు పెట్టుకోని మీస్వార్ధపూరిత సిద్దాంతాలకోసం అదివాసీల అభివృద్దిని అడ్డుకుంటూన్నారు అని మా అమయక బిడ్డలను మీభావజాలంకి అకర్షితులు చేసి వారిని బలవంతంగా పార్టీలో చెర్పించుకోని వారి జీవితాలను నాశనం చేస్తున్నారు అని మవో యిస్టు పార్టీ వలన మారుమూల గ్రామస్తులు కనీస అవసరాలకి దూరం అవుతున్నారు అని గ్రామాల్లో జీవనం కోసం అటో, ట్రాక్టర్‌లు కోనుకున్న వారి వద్ద నుండి బలంవంతపు వసూళ్ళకి పాల్పడుతు నష్టానికి గురి చేస్తున్నారు అని మాభవిష్యత్ తరాల మనుగడకోసం అదివాసీల పక్షాన కోరుతాన్నం అంటూ తమ బ్రతుకులను తమని బ్రతకనివ్వాలి అని తమ సమస్యలను తామే పోలీసులకి సహకరించి పరిష్కరించుకుంటాం అంటూ అందులో పేర్కోన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సిపిఐ జిల్లాకార్యదర్శి తోట మల్లిఖార్జున్‌రావు**



**వెంకటాపురం(నూగూరు), అక్టోబర్02, ప్రభాతవార్త:**
అంగన్‌వాడీలు, మధ్నాన్నబోజన కార్మికుల సమస్యలు పరిష్కరించడం లో ప్రభుత్వం పట్టింపులేకుండా వ్యవరిస్తుంది అని ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్న వారి సమస్యలని తీర్చే ప్రయాత్నం ప్రభుత్వం చేయడం లేదని అని సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జున్‌రావు విమ ర్శించారు మండ ల కేంద్రంలోని అంగన్‌వాడీ, మధ్నన్న బోజన కార్మికుల ర్యాలీలో అయన పాల్గోన్నారు మహత్ముని జన్మదినరోజునైన ప్రభుత్వం మనసు మార్చుకోని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్దానిక గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు వారి న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించి వారి వేతనాలు పెంపుదల చేయాలని లేదంటే సమ్మెను ఉదృతం చేస్తాం అని అయన హెచ్చరించారు. మీనాకుమారి, బివివి కృష్ణ కుమారి, అరుణ, రాజీ, కట్ల రాజు, సంఖ్య అదినారయణ, కుడు ముల సమ్మక్క, కోక్కిరి రాంబాబు, నాగమణి, తిరుపతమ్మ, సరస్వతి పాల్గోన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త:**
జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నాయకులు గాంధీజి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలి యాబి సలీం, కార్యదర్శి రమాదేవిలు గాంధీజి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రపంచానికి సత్యాగ్రహం , అహింస అనే పదునైన ఆయుదాలను పరిచయం చేసిన వ్యక్తి మహాత్మా గాంధీ అని కొని యాడారు. సత్యాగ్రమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లా ది భారతీయులకు స్వేచ్ఛా స్వతత్రాన్ని అందించిన జాతి పిత మహాత్మాగాంధీ అని కొనియాడారు. స్వచ్ఛతా హి సేవా కార్యమ్రాలు గత నెల 15వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు జరిగిన కార్యమ్రాలపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వలియాబీ, సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామాలను స్వచ్ఛతగా ఉంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రోడ్లపై చెత్తా చెదారం వేయడం వల్ల వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. ప్రజలు వారి వారి ఇళ్లలను, గ్రామాలను, వార్డులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కర్ల అరుణ, వార్డు సభ్యులు కనక తార, రంజిత్, స్వప్న, మానస, మల్లమ్మ, నాగరాజు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సిబ్బంది, జీపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకం నిరుపేదలకు వరం



**దుగ్గొండి, అక్టోబర్ 2, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం నిరుపేదలకు వరం లాంటిదని రైతు మండల సమన్వయ సమితి కన్వీనర్ తోకల నర్సింహా రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం గృహలక్ష్మి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టి నిరుపేదలను ఆదుకున్నాడన్నారు. పనులను వేగవంతంగా చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్, ఉప సర్పంచ్ యాదగిరి, సుధాకర్, కామిశెట్టి ప్రశాంత్, పోలోజు లింగమూర్తి, కక్కెర్ల ప్రమోద్ కుమార్, సంపత్, యాదగిరి, సమ్మయ్య పాల్గొన్నారు.

# చిల్లర రాజకీయాలు చేయడం సరికాదు

## -ఎమ్మెల్యే పెద్ది

ఖానాపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

కొందరు కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటూ నియోజకవర్గ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో వివిధ పార్టీల నుండి దాదాపుగా 50 కుటుంబాలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో సోమవారం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పంట నష్టపరిహారం చెక్కుల విషయంలో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నానని అన్నారు.ప్రతి కార్యకర్తను కూడా కంటికి రెప్పాలా కాపాడుకుంటానని అన్నారు.



**పంట నష్టపరిహార చెక్కుల పంపిణీ...**

మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో మార్చి నెలలో జరిగిన పంట నష్టానికి ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున పంట నష్టపరిహార చెక్కులు పంపిణీ చేశారు.మొత్తం 901 రైతులకుగాను 80 లక్షల 90 వేల రూపాయల చెక్కుల పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లా డుతూ ఎవరికైన రైతులకి పంట నష్టం చెక్కులు రాకుండా ఉన్నట్ల యితే వారికి సబ్సీడీలో యాంత్రీకరణ పథకం ద్వారా రైతలుకు ఉపయోగపడే వ్యవ సాయ పని ముట్లను అంది స్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓడిసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏడీప శ్రీనివాస్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మండల పార్టీ అధ్య క్షులు మహాలక్ష్మి వెంకట్రామ్ నర్సయ్య, ఖానాపురం



ఉప సర్పంచ్ మేడిద కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్, సొసైటీ డైరెక్టర్లుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### -ఐజేయు ఆధ్వర్యంలో నిరసన

### -గాంధీ విగ్రహనికి వినతి పత్రం అందజేత

మల్హార్‌రావు, అక్టోబర్ 2, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలంటూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, టియు డబ్ల్యుజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆదేశాల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్, తహాశీల్దార్ కార్యాలయాల ముందు ఆందోళన, నిరసన చేపట్టి గాంధీ విగ్రహనికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టియుడబ్ల్యుజే(ఐజేయు) జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్ మాట్లాడారు. దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వే పాసులు పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శనిగల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు బుర్ర సుధాకర్, జిల్లా ఈసి మెంబర్ చొప్పరి రాజు, రాగం కుమార్, మల్కా కార్తీక్, చొప్పరి రాజయ్య, ఐత వినయ్ పాల్గొన్నారు.

## వన్యప్రాణులను కాపాడుకోవాలి

కొత్తగూడ అక్టోబర్ 2 ప్రభాతవార్త

వన్యప్రాణులను కాపాడుకోవల్సిన బాధ్యత మన అందరిదని గూడూరు వన్యప్రాణీ విభాగం ఎఫ్‌డిఓ చంద్రశేఖర్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని అటవి శాఖ కార్యాలయం నుండి విద్యార్థులు, అటవిశాఖ సిబ్బందితో కలిసి జాతీయ వన్యప్రాణి వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని వీదివీదిన ర్యాలీ నిర్వహించారు.అనంతరం గూడూరు విడిజన్‌లో అనేక రకాములైన చాలా అరుదైన వ్యన్యప్రాణులు ఉన్నాయని వాటిని ఇక్కడి నుండి తరలి వెళ్లకుండా వాటి మనుగడకు మనం అందరం తోడ్పాటు చేయాలనీ కోరారు.అక్టోబర్ 2 నుండి 8 వరకు జరగే జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, ట్రెక్కింగ్ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఎఫ్ ఆర్ఓ వజాహత్, డిఆర్ఓ లు కరుణ, చైతన్య, ఎఫ్ఎస్ఓ లు మెహన్, రాజేష్, పద్మారావు, బీట్ అధికారులు బిక్కు, చాణక్య, విక్రమ్, సతీష్, లక్ష్మినర్సు, రాంబాబు, సూరయ్య, వసంత, సంజీవ, రాణి, రజిని పాల్గొన్నారు.




## ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీపై అవగాహన

మల్హార్‌రావు, అక్టోబర్ 2, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ సేవలపై ఆరోగ్యశ్రీ టీం లీడర్ అనిల్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పరిధిని ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల నుండి రూ.5లక్షల వరకు పెంచినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ డిజిటల్ హెల్త్‌కార్డుకు సంబంధించి ఆయుష్మాన్ భారత్‌లో గతంలో ఈకేవైసీ చేయించుకున్న వారు ఇప్పుడు ఈకేవైసీ చేయించుకోవాల్సిన అవసరం లేదన్నారు. గ్రామంలో ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్ కింద లబ్ది పొందిన లబ్దిదారుల వివరాలు వెల్లడించారు. పథకంలో 1672వ్యాధులకు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. భూపాలపల్లి జిల్లాలోని నాలుగు హస్పిటల్లో ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీలో చికిత్స అందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య మిత్రలు రేపాల రాము, కోటేష్ తదితరులు ఉన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలి

### పోస్టల్ ఏఎస్పీ అనంతరామ్ నాయక్

పరకాల,ప్రభాతవార్త



మొక్కలు పెంపకమే కాదు వాటికి నీరు పోసి సంరక్షించాలని మొక్కలు పెంచడంతో వర్షాలు పరిశుభ్రత, స్వచ్ఛమైన గాలి లభిస్తుందని పరకాల సబ్ డివిజన్ పోస్టల్ అసిస్టెంట్ సూపర్డెంట్ అనంతరామ్ నాయక్ అన్నారు.కేంద్ర ఆదేశాల మేరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని ప్రధాన కార్యాలయంలో సిబ్బందితో కలిసి అనంతరామ్ నాయక్ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి దేవుడు ఇచ్చిన వరం,ప్రకృతిని కాపాడితే అది మనలను కాపాడుతుందని అన్నారు.చెట్లను నరికి ప్రకృతిని నాశనం చేస్తే విలయాలు సంభవిస్తాయని హెచ్చరించారు.దేశంలో ప్రతి మనిషికి సగటున కేవలం మూడు చెట్లుమాత్రమే ఉనా న్నయని చెప్పారు.వాతావరణం సమతుల్యత బాగా ఉండాలంటే భూ విస్తీర్ణంలో 33 శాతం అడవులు ఉండాలన్నారు.నేటి మొక్క రేపటి చెట్టుగా మారిఆక్సిజన్ నీడను ఇస్తాయని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు మానవాళి మనుగడకు ఒక చెట్టుని పెంచి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు.భూమిపై జీవరాశి మనుగడకు ఓజోనే కారణమని చెప్పారు.సమస్త జీవకోటికి ఓజోన్ పొర రక్షణ కవచమని దాన్ని కాపాడుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భవ, గాంధీ జయంతి

### సందర్భంగా ములుగులో రక్తదానం శిబిరం

### రక్తదానం చేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.అప్పయ్య

ములుగు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :




ఆయుష్మాన్ భవ, గాంధీ జయంతి సందర్భంగా ములుగు జిల్లా ఆసుపత్రిలో డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య సైతం రక్తదానం చేసి పలువురికి ఆదర్శమయ్యారు. ఈ సందర్భంగా డా. అప్పయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని, రక్తదానంతో ఒకరి ప్రాణధానం చేసినవారవుతారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డా. నిఖిల్, డా. అభినవ్, డా. రాహుల్, పస్రా నుండి యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డా.జగదీశ్వర్, ఆర్ఎంఓ డా. ప్రవీణ్ రెడ్డి, డా. వంశీకృష్ణ, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్, బ్లడ్ బ్యాంకు ఎల్‌టి సతీష్, హెడ్ సిస్టర్ రాధ, స్టాఫ్ నర్స్ జయప్రదలు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన మంత్రి,చీఫ్ విప్

హన్మకొండ,ప్రభాతవార్త



హన్మ కొండలో జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి ఉత్సవాలను సోమవారం నిర్వ హించారు.ఈ ఉత్సవాలను పురస్క రించుకుని పబ్లిక్ గార్డెన్‌లోని ఆయన విగ్రహానికి రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ మ ంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,కుడా చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్,జిల్లా లైబ్రరీ చైర్మన్ అజీజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని అడుగు జాడల్లో నడుద్దాం

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల,ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ గాంధీజీ చూపిన బాటలో పనియనించాలని పరకాల ఎమ్మెలే య చల్లా ధర్మారెడి డ అన్నారు.సోమవారం గా ంధీ చౌక్ వద్ద మహాతా మ్గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గాంధీ చూపిన బాటలో పయనించాలని కోరారు.అహింస ఆయుధంగా బ్రిటిష్ వారిని ఎదిరించి శాంతియుతంగా పోరాడి దేశానికి స్వాంతంత్ర య్ం అందించి జాతిపితగా నిలిచారన్నారు.శాంతి అహింసా అంటరానితనంకుల మత వివక్ష లేని సమాజ స్థాపనకు కృషి చేసిన జాతిపిత గాంధీజి అని కొనియాడారు.గాంధీ ఆశయాల సాధనకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు.పేదలకోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. కేసీఆర్ సారథ్యలోనే బిఆర్ఎస్ గాంధీజీ అడుగు జాడల్లోనే నడుస్తుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో పట్టణఅధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను,మున్సిపల్ చైర్మన్ సోదా అనిత,వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి,కౌన్సిలర్లు,మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి,నాయకులు కార ్యకర్తలు పాల్గొన్నారు.



# మీడియా రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి

**ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి**
**జర్నలిస్టులకు రైల్వే పాస్‌లు పునరుద్దరించాలి**
**మహాత్మునికి వినతి పత్రం**
**ఎంజిఎం జంక్షన్‌లో వరంగల్ టియుడబ్ల్యుజె ఆందోళన**

*పోచమ్మ మైదాన్,అక్టోబర్ 02, ప్రభాతవార్త*

దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయడంతో పాటు ప్రత్యేకంగా మీడియఆ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని వరంగల్ జిల్లా టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు ప్రధాన




కార్యదర్శులు రాంచందర్, మట్ట దుర్గా ప్రసాద్‌లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాంధీ జయంతి రోజున దేశ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయూ), టియు




డబ్ల్యుజె రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు సోమ వారం వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎంజిఎం జంక్షన్‌లో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వ హించారు. జంక్షన్ నుంచి నినాదాలు చేసు కుంటూ గ్రేటర్ వరంగల్ మున్సి పల్ కార్పొరేషన్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల స్వేచ్ఛను హరిస్తు, హక్కులను కాలరాస్తూ గత కొన్ని సంవత్స రాలుగా వారి సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించు కోవడం లేదన్నారు కొంతమంది ప్రజాప్రతినిధులు జర్నలిస్టులను బెదిరింపులకు గురి చయడం వారిని మానసికంగా కృంగదీయడం చాలా రోజులుగా అనేక ప్రచార మాద్యమాల్లో చూస్తూనే ఉన్నా మన్నారు, అదేవిధంగా అక్రిడేటెడ్ జర్నలిస్టులకు రైల్వే పాసులు పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సొంత ఇంటి కల దశాబ్దాలు గడుస్తున్నా ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల సాకారం కాలేదన్నారు. జర్నలిస్టుల భద్రత, భరోసా, స్వేచ్ఛ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సి ల్ సభ్యులు సంగోజు రవి, మిద్దెల రంగనాథ్, యూనియన్ కోశాధికారి వడిచర్ల శ్రీనివాస్, యూనియన్ ఉపాధ్యక్షులు జన్ను స్వామి, కూర్ణ వెంకటేశ్వర్లు, అలవాల సదాశివుడు, అజయ్ సతీస్, సంతోష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆడెపు సాగర్, పేరుమాండ్ల మధు, బేతి ఉమాశంకర్, ప్రెస్‌క్లబ్




బాధ్యులు పొడిశెట్టి విష్ణువర్ధన్, వలిశెట్టి సుధాకర్, ఎండి.నయిం పాషా, విజయ్ రాజ్, గోపి, గంగరాజు, యూనియన్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## జాతి గర్వించదగ్గ మహానేత బాపూజీ

**మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ బాపూజీకి నివాళి**

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 02, ప్రభాతవార్త*



జాతి గర్వించదగ్గ మహానేత బాపూజీ అని బల్దియా మేయర్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయం ఆవరణలో గల మహాత్ముని విగ్రహానికి మేయర్, కమిషనర్ షేక్ రిజ్వాన్ బాసా, ఉప మేయర్ రిజ్వానా షమీ మ్ మసూద్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మహాత్ముని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గ్రామ స్వరాజ్యం కోసం పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా సమగ్ర అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. సిఎం కేసిఆర్ సూచనల మేరకు స్వాతంత్ర్య వజ్రోత్స వాల సందర్భంగా గాంధీ జీవిత చరిత్ర ఆధారంగా తీసిన గాంధీ సినిమాను గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా ప్రదర్శించినట్టు తెలిపారు. వేలాది మంది విద్యార్థులు గాంధీజీ పోరాటాన్ని, ఆయన జీవితాన్ని చూసి ఆనందించి ఆదర్శంగా స్వీకరించే అవకాశం కల్పించారని సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంఓ సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈలు సంజయ్ కుమార్, డిఇ రవి కుమార్, బల్దియా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కె.వి.కె ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం

*ఖిలా వరంగల్ అక్టోబర్ 02 ప్రభాతవార్త:*



పి.వి.నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు వారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం తెలంగాణ నాలుగో బెటాలియన్ పోలీసు శిక్షణ కళాశాలలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమాన్ని నిర్వషించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, మత్స్య శాస్త్రవేత్త, డాక్టర్.జి.గణేష్ మాట్లాడుతూ పరిసరాల శుభ్రత, స్వచ్ఛ భారత్ యొక్క ప్రాముఖ్యత గురించి పోలీసు శిక్షణ కళాశాల సిబ్బందికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోలీసు శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ ఐ.పూజా మాట్లాడుతూ గ్రామ, రాష్ట్ర, దేశ స్థాయిలో స్వచ్ఛ భారత్ ద్వాదా అవలంబించాల్సి న అంశాలు, లక్ష్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం తదుపరి అనంతరం పోలీసు శిక్షణ కళాశాల సిబ్బంది ఉన్నతాధికారులు స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు శిక్షణ కళాశాల ప్రన్సి పల్ డాక్టర్. జి.గణేష్, మత్స్య శాస్త్రవేత్త, శ్రీనివాసరావు డి.ఎస్సి బిక్షపతి డి.ఎస్పి, చంద్రశేఖర్ సి.ఐ, కాశీరాం నాయక్ సి.ఐ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెటాలియన్‌లో గాంధీ, బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

*ఖిలా వరంగల్ అక్టోబర్ 02 ప్రభాతవార్త:*



ఖిలా వరంగల్ మండలం మామునూర్ నాలుగవ బెటాలియన్ ఆవరణలో మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి ఉత్స వాలు ఘనంగా నిర్వ హిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బెటాలియన్ కమాండెంట్ సిహెచ్ సింధు శర్మ ఐపీఎస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమాండెంట్ మాట్లాడుతూ గాంధీజీ సత్యం అహింస అనే సిద్ధాంతంతో స్వతంత్ర ఉద్యమాన్ని నడిపించారని అలాగే మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో దేశ గతిని మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జయరాం, వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐలు శోభన్, దయాశీల, పురుషోత్తం రెడ్డి, అశోక్, యూనిట్ డాక్టర్ విజయ్ కుమార్ అధికారులు, మినిస్టీరియల్ స్టాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో గాంధీ ఆశయాలు మరుగున పడ్డాయి

**..అహింసా మార్గం తప్పా అన్ని మార్గాలు అమలు అవుతున్నాయి**
**..అప్పుల అక్రమాలు తప్పా రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేం లేదు**
**..బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**

*వరంగల్ అక్టోబర్ 02 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో మహాత్మా గాంధీ నమ్మి స్వాతంత్ర్యం సాధించిన అహింసా మార్గం తప్పా అన్ని మార్గాలు అమలు అవుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ, వరంగల్ తూర్పు కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. అక్టోబర్ 2న 154వ గాంధీ జయంతి సందర్భంగా వరంగల్ తూర్పులో పలుచోట్ల జయంతి ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కుసుమ సతీష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మహాత్మా గాంధీ చిత్ర పఠాలకు విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బ్రిటీష్ పాలనలో మహాత్మా గాంధీ అహింసా మార్గం ద్వారా దేశ ప్రజలకు స్వాతంత్రాన్ని అందస్తే తెంగాణలో కెసిఆర్ హింస అక్రమాలతో పాలన చేస్తున్నాడని అన్నారు. స్వరాష్ట్రంలో అప్పులు అక్రమాలు తప్ప తెలంగాణ ప్రజలకు ఎం మిగుల లేదని బంగారు తెలంగాణలో భావితరాలకు భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. గతంలో కంటే రాష్ట్రంలో బాపూజీ ఆదర్శలు, భావజాలం మరింత అవసరమయ్యే పరిస్థితులు రావడం భాదాకరం అన్నారు. మౌనంతో కూడా యుద్ధం చేయవచ్చని స్వాతంత్ర ఉద్యమంలో ఏ విధంగా ప్రజలను మమేకం చేసి బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూల్చారో ప్రతి భారతీయుడికి తెలుసని వారి బాటలోనే భారతీయులమైన మనమందరం నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, ప్రతినిధి మార్టిన్ లూతర్, బీజెపీ సీనియర్ నాయకులు బైరి మురళి కృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి నాగరాజు, మైదం వీర స్వామి, తూర్పు నియోజకవర్గం ఐటీ సోషల్ మీడియా కన్వీనర్ ఇనుముల అరుణ్, కాసు శిల్ప, 36వ డివిజన్ ఉపాధ్యక్షులు దుస్సా శ్రీధర్, కార్యదర్శి ఆకారపు శేఖర్, బంక రాజ్ కుమార్, జోగు రాజేంద్రప్రసాద్, ఐటీ సోషల్ మీడియా కన్వీనర్ జోగు మధుకుమార్, సిద్ద రాజు, మడిపెల్లి నరేష్, గుండేటి రాజు, మాడిశెట్టి రాజేష్, మధు, 35వ డివిజన్ అధ్యక్షులు ఇనుముల అజయ్, శ్రీనివాస్, వైట్ల గణేష్, పిత్తల వెంకటయ్య, కృష్ణ, 38వ డివిజన్ కిసాన్ మోర్చా ఇనుముల రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఎంజిఎంలో గాంధీ జయంతి వేడుకలు

*పోచమ్మ మైదాన్,అక్టోబర్ 02, ప్రభాతవార్త*




జాతిపిత గాంధీ జయంతిని సందర్భంగా ఎంజిఎ ఆస్పత్రిలో సూఎ రిటెండెంట్ డా.వి.చంద్రశేఖర్ గాంధీ విగ్రమఆనికఇ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓలు డాక్టర్ కె.మురళి, డాక్టర్లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీజికి నివాళ్లర్పించిన ఎర్రబెల్లి ప్రదీప్‌రావు

*పోచమ్మ మైదాన్, అక్టోబర్ 02, ప్రభాతవార్త*



జాతి పిత మహత్మా గాంధీజి 154 జయంతి సంద ర్భంగా 20 డివి జన్‌లో కాశిబుగ్గ శివాల యం వద్ద గల గాంధీజీ విగ్రహానికి బిజేపి రాష్ట్ర నాయకులు, అర్బన్ కోఆ పరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## జిల్లాకోర్టు ప్రాంగణంలో స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమం

*జనగామ టౌన్, అక్టోబరు 2 ప్రభాతవార్త :*



గాందీ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ హైకోర్టు వారి ఆదేశానుసారం స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం జనగామ జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత గురించి కోర్టు సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది, జిల్లా కోర్టు సిబ్బంది, లీగల్ ఎయిడ్ డిపెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

*కొడకండ్ల,అక్టోబరు 2 ప్రభాతవార్త :*



మండలంలోని ఏడునూతుల గ్రామం నుంచి మండలపార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్ ఆధ్వర్యంలో సోమవారం భరాస పార్టీనుంచి కాంగ్రెస్‌పార్టీలోకి భారీగా చేరారు. గ్రామంలోని యాదవసంఘం గౌడ సంఘం ముదిరాజ్ సంఘం, విశ్వకర్మసంఘం, ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఝూన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఝూన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీ కార్డులను వెంటనే అమలు చేస్తామని కార్యకర్తలు అందరూ బూత్ లెవల్, గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికుని లాగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గ్రామపార్టీ అద్యక్షులు వెలికట్ట వెంకన్న, సోమనర్సయ్య, భిక్షపతి, రమేష్, సునీల్‌రెడ్డి, అంజయ్య, కలీం కోట వెంకన్న, యాకేష్‌యాదవ్, గ్రామపెద్దలు, అన్నిగ్రామాల అధ్యక్షులు, ముఖ్యనాయకులు, మండల ఇన్‌చార్జి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## హనుమాన్ గుడికి దాతల విరాళం

*బచ్చన్నపేట, అక్టోబరు 2 ప్రభాతవార్త :*



మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో హనుమాన్ గుడి పునఃనిర్మాణం సహాయార్థం బీజేపీ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప రూ.11,111లను అందించారు. బచ్చన్నపేట కోఆపరేటీవ్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందరన రూ.10వేల 116లు అందించారు. అదేవిధంగా మండల బీఆర్ఎస్ నాయకులు జిల్లా సందీప్ రూ.10వేలు అందించారు. ఈ కార్యక్రమంలో తాతిరెడ్డి శశిధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మునిగడప ఇంద్రయ్య, తాళ్లపల్లి రామకృష్ణయ్య, కంసాని ఎల్లారెడ్డి, మంతపురి సురేష్; బంగారు మహేష్, వెల్దండ మహేందర్, కుక్కల బాలకిషన్, క్రరైబాబు, బంగారు సురేష్ తదితరులు పాల్గొన్నారు. దాతలకు నాగిరెడ్డిపల్లి హనుమాన్ సేవాసమితి తరుపున కృతజ్ఞతలు తెలియచేశారు.

# జిల్లావ్యాప్తంగా ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ జిల్లా వ్యాప్తంగా సోమవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా జనగామ పట్టణంలోని ఆర్యవైశ్య మహాసభ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సంయుక్తంగా మన జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు బిజ్జాల నవీన్, ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జైన రమేష్, పజ్జూరి గోపయ్య, జనగామ వైశ్యప్రముఖులు ప్రతి నిధులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు అరుగుల శ్రీనివాస్ అధ్యక్షతన గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్రగుప్తా, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య, రైస్‌మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పజ్జూరి జయహరి, సంఘం అవోపా జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, ఆర్యవైశ్యసంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు, నాయకులు భిక్షపతి, శివరామకృష్ణ, ఎర్రం ప్రసాద్, లగిశెట్టి శంకర్‌లింగం, శ్రీనివాస్, కిరణ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

**– పాలకుర్తిలో..:** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని జీపీ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్



దయన్న దివ్యాంగుల సేవాసమితి ఆర్యవైశ్య సంఘం బీజేపీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ సేవలు కొనియాడారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వి.యాకాంతరావు, దయన్న దివ్యాంగుల సేవాసమితి జిల్లా అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, నియోజకవర్గం కార్యదర్శి మంద ఎల్లయ్య, మండలశాఖ అధ్యక్షుడు మద్దికుంట్ల స్వామి, వెంకన్న, కొంగరి భిక్షపతి, యాకయ్య, బీజేపీ నాయకులు దొంగరి మహేందర్, కమ్మగాని శ్రీకాంత్, రామ్మోహన్‌రెడ్డి, ఆర్యవైశ్యసంఘం నాయకులు కృష్ణమూర్తి, సోమేశ్వర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్రం కోసం జీవితాంతం అంకిత భావంతో పోరాటం చేసి స్వాతంత్ర్యం సాధించిపెట్టిన మహాత్మ గాంధీ మహనీయుడని కాంగ్రెస్‌పార్టీనాయకురాలు హనుమాండ్ల ఝూన్సీ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని జీపీ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పార్టీ నాయకులు జలగం కుమార్, బైరు భార్గవ్, భాస్కర్, బాలరాజు, ఐలేష్‌యాదవన, రమేష్ పాల్గొన్నారు.

**– లింగాలఘణపురంలో..:** మండలంలోని నేలపోగుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవుల ఎల్లమ్మ, వార్డుసభ్యులు గుగ్గిళ్ల యాకలక్ష్మి, అబ్బుసాయిలు, ఓబీసీసెల్ సభ్యులు జోగురాజు, యూత్‌నాయకులు గైని ప్రవీణ్, ఆకుల సాయిప్రసాద్, కోల నవీన్,కందగట్ల భాస్కర్, గొలనుకొండ నాగరాజు, గుగ్గిళ్ల సతీష్, గోగుభాస్కర్, జి.ప్రభాకర్, జి.నవీన్, శ్రీధర్,



పన్నీరు అరుణ్, నాగరాజు, సీనియర్‌నాయకులు బండిసోమయ్య, గైని చిన్న అబ్బయ్య, మైల అంజయ్య, కమ్మరి సత్తయ్య, రాములు, అబ్బులు, లక్ష్మయ్య, గైనిరాజు, నర్సింహులు, భిక్షపతి, వెంకన్న, రవి, భిక్షపతి, నాగేష్, శ్రావణ్, అఖిల్, వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

**– బచ్చన్నపేటలో..:** మహాత్మా గాంధీ సంత్యాగ్రహం, అహింస సిద్ధాతాలు ఎప్పటికీ



అనుసరణీయమని బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, పాక్స్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మాజీ ఎంపీపీ వేముల బాలరాజు, బీజేపీ జనగామ నియోజకవర్గ నాయకుడు బీరప్ప అన్నారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామాలతోపాటు మండలకేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈదులకంటి ప్రతాప్, వంచ వెంకట్‌రెడ్డి, నిడిగొండ శ్రీనివాస్, ఉప్పలోజు బ్రహ్మాచారి, బీజేపీ మండల అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి, బేజాడి సిద్దులు, శర్మ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి, అల్వాల ఎల్లయ్య, కాశీపతి, తేలుకంటి శ్రీనివాస్, సురేందర్, ఉప్పలయ్య, దొంతుల చంద్రమౌళి, ఎండి.కైసర్, నరసింహాచారి, సందీప్, లింగం, ఉపేందర్ పాల్గొన్నారు.

**– తరిగొప్పులలో..:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని బస్టాండ్ కూడలిలోని మహాత్మాగాంధీ విగ్రహానికి ఆర్యవైశ్యసంఘం, బీజేపీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దిడిగం కనకయ్య, బెజుగం లక్ష్మీనారాయణ, జిడిగం బిక్షపతి, వేణుగోపాల్, శివకుమార్, సుధాకర్, రాజు, ఉషాకిరణ్, బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్, రామ్‌నరసింహారెడ్డి, ప్రతాప్, రాంబ్రహ్మాం, నేతుల సత్తయ్య, రాజన్‌బాబు, వెంకటేశ్వర్లు, శేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

**– రఘునాథపల్లిలో..:** మండలకేంద్రంతో పాటు కంచనపల్లిలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, లయన్స్‌క్లబ్ నాయకులు, రైల్వేస్టేషన్ దగ్గర గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గాదె మహేందర్‌రెడ్డి, కోళ్లరవిగౌడ్, లొక్కుంట్ల ప్రవీన్, ఇబ్రహీంపాషా, మినుముల వెంకట్‌రెడ్డి, అల్లిబిల్లి క్రిష్ణ, లింగాల జోగారెడ్డి, గొల్లూరి పృథ్వి, తొటకూరి రమేష్, కూరెళ్లి ఉపేందర్, శ్యామిశెట్టి శంకరయ్య, శంకర్‌రెడ్డి, ముని పాల్గొన్నారు.

**– జఫర్‌గడ్‌లో..:** గాంధీ చూపిన మార్గం అనుసరణీయమని మండల ఆర్యవైశ్యసంఘం ప్రధాన కార్యదర్శి బోనగిరి శ్రావణ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు అంచూరి యుగంధర్ అన్నారు. మండలకేంద్రంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను జఫర్‌గడ్ ఆర్యవైశ్యసంఘం, కాంగ్రెస్‌పార్టీతోపాటు వివిధ గ్రామాల్లోని జీపీ కార్యాలయాల్లో గాంధీజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు



పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాంశెట్టి రామయ్య, ఇమ్మడి అశోక్, గందె సోమన్న, దొడ్డరాజ్‌కుమార్, బెలిదె హరిశంకర్, అంచూరి శరత్, బజ్జూరి సుధీర్, సంతోష్, తాటిపల్లి నవీన్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు నూకల ఐలయ్య, మంచాల ఎల్లయ్య, భిక్షపతి, సోమనారాయణ పాల్గొన్నారు.

**– కొడకండ్లలో..:** మండలకేంద్రంలోని స్థానిక జీపీ కార్యాలయం వద్ద సోమవారం సర్పంచ్ పసునూరి మధుసూదన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డుసభ్యులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి గంట శ్రీను తదితరులు పాల్గొన్నారు. మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్, మండల ఉపాధ్యక్షులు కొబ్బరిబోయిన మహేందర్, కిసాన్‌సెల్ అధ్యక్షులు జగన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నూనెముంతల సోమనర్సయ్య, పట్టణ అధ్యక్షులు మసురం రవీందర్, ఎస్సీసెల్ అధ్యక్షులు ధర్మారం భిక్షపతి,రంగాపురం అధ్యక్షులు సోమవారం ఐలయ్య, లక్ష్మక్కపల్లి గ్రామపార్టీ అధ్యక్షులు జంపాల శ్రీనివాస్, రంగాపురంఉపసర్పంచ్ జలగం సోమయ్య, మండల అధికార ప్రతినిధి జక్కుల సంజీవ, బీసీసెల్ అధ్యక్షులు ఐతరాజు, సీనియర్ నాయకులు ఆకవరం సోమేశ్, తిరుమల భిక్షం, సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

**– దేవరుప్పులలో..:** దేవరుప్పుల మండలం, సీతారాంపురం గ్రామంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలను ఎంపీపీ బసన సావిత్రి మల్లేశం, సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్ గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు బస్వ వెంకన్న, ఉపసర్పంచ్ మహ్మద్ యాకూబ్‌పాషా, వార్డుసభ్యులు గణపతి, మండల యూత్ ఉపాధ్యక్షుడు పాషా, సీనియర్ నాయకులు ఆంజనేయులు, యాదగిరి, శివాజీ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

# జిల్లా కలెక్టర్‌ను విమర్శించడం హేయమైన చర్య

**- నేడు నల్లబ్యాడ్జీలతో ఉద్యోగ సంఘాల నిరసన**

*జనగామ టౌన్, అక్టోబరు 2 ప్రభాతవార్త :* నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలుపరుచడంలో కీలకపాత్ర వహిస్తూ పారదర్శకంగా విధులు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యను విమర్శించడం అత్యంత దారుణమైన హేయమైన చర్య అని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ఉద్యోగుల సంఘం (ట్రెస్సా) తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ జాతీయ, రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డులు పొందడంలో కీలకపాత్ర వహించి జిల్లాను మొదటిస్థానంలో నిలుపుటకు అహర్నిశలు కృషిచేస్తున్న జిల్లా పాలన అధికారిని విమర్శించడం చాలా బాధాకరమని వారు పేర్కొన్నారు. ఏ సమయంలోనైనా అందరికి అందుబాటులో ఉండే అధికారి అని అన్నారు. కొందరు వారి ఉనికికోసం తప్పుడు ఆరోపణలు చేస్తూ విమర్శించడం జరుగుతుందన్నారు. ముక్కుసూటి అధికారిగా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద మధ్యతరగతి వారందరికి అందచేయడంలో విజయవంతం అవుతున్నారని అలాంటి అధికారిని విమర్శిస్తే సహించేది లేదని వారు పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలకు నిరసనగా నేడు(మంగళవారం) మధ్యాహ్న భోజన సమయంలో అన్ని ఉద్యోగ సంఘాలు కలెక్టరేట్ ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 2 ప్రభాతవార్త :*



మండలంలోని చాగల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1975-76సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాల ఆవరణలో సమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇందులో పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు. ఆత్మీయ సమ్మేళన సభకు ప్రస్తుత పాఠశాల హెచ్ఎం కొమురయ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో మొదటగా స్వర్గస్తులైన ఉపాధ్యాయులకు తమ తోటి విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో వారు చదివిన సమయంలో విద్యాబోధన చేసిన నాటి ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణని, తెలుగు పండిట్ వెంకటాచార్యను విద్యార్థులు సత్కరించారు. పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకార్థంగా పాఠశాలకు ఒక బీరువాను కానుకగా సమర్పించారు. కార్యక్రమానికి విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి ఆనందంగా గడిపారు. ఈసందర్భంగా వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. కార్యకమంలో పూర్వ విద్యార్థులు సదాశివుడు, చిరంజీవులు, ధనుంజయులు, సోమశేఖర్, గాలిరెడ్డి, వెంకటరెడ్డి, అశోక్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, వి.వెంకటేశ్వర్లు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

*తరిగొప్పుల, అక్టోబరు 2 ప్రభాతవార్త :* తెలంగాణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆదేశానుసారం తరిగొప్పుల మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ దూదిమెట్ల నరేష్ చేతుల మీదుగా హైదరాబాద్ ఎల్‌బీ నగర్‌లో ఈనెల 6,7,8 తేదీలలో జరగబోయే ఫోటోగ్రఫీ ఎక్స్పో పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ తిరిగిరాని జ్ఞాపకాలను తనదైన నైపుణ్యంతో ఫోటోతీసి సజీవంగా నిలిపేది ఫోటోగ్రాఫర్ మాత్రమేనని కొనియాడారు. ఫోటోట్రేడ్ ఎక్స్పోను ప్రతీ ఒక్క ఫోటోగ్రాఫర్ వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఫోటోగ్రాఫర్స్ ఉపాధ్యక్షుడు సుంకరి యాదగిరి యాదవ్, మండల అధ్యక్షుడు నామ్ శ్రీనివాస్, సభ్యుడు మేర్గోజు సుధాకర్, మడికొండ తిరుమలేష్, బైరి శ్రీకాంత్, రమేష్, సాయికుమార్, మధు, మహేష్, నందనబోయిన కుమార్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పాలడుగు ఉప్పలయ్య మృతి పార్టీకి తీరని లోటు

*దేవరుప్పుల, అక్టోబరు 2 ప్రభాతవార్త :* మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికిచెందిన బీజేపీ ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు పాలడుగు ఉప్పలయ్య ఆదివారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆయన భౌతికకాయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి అంతిమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ నాయకుడు ఉప్పలయ్యను కోల్పోవడం చాలా బాధకరం అని, పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే నాయకుడి మరణం కలచివేసిందని అన్నారు. కార్యకమంలో దేవరుప్పుల మండల అధ్యక్షుడు భాగాల నవీన్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కరుణాకర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ నల్లనరసింహులు జయంతి వేడుకలు

*దేవరుప్పుల, అక్టోబరు 2 ప్రభాతవార్త :*



దేవరుప్పుల మండలం కడవెండి గ్రామ ముద్దుబిడ్డ కామ్రేడ్ నల్లనర్సింహులు 97వ జయంతి వేడుకలను కడవెండి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాటిపెల్లి మహేష్, గ్రామ సర్పంచ్ పోతిరెడ్డి బెత్తినా ఆధ్వర్యంలో ఆ మహనీయుని స్థూపంవద్ద జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ బస్వసావిత్రి మల్లేశం, జిల్లా నాయకులు పల్లా సుందర్‌రామిరెడ్డి హాజరై ఆ మహనీయుని స్థూపంవద్ద పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చింతరవి, మండల అధికార ప్రతినిధి సుడిగెల హనుమంతు, ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గద్దంరాజు, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.మజార్, పాక్స్ వైస్‌చైర్మన్ నక్క రమేష్, ఉపసర్పంచ్ కాశబోయిన నగేష్, వంగ అర్జున్, నల్ల ఉమేష్, నల్ల లక్ష్మీపతి, నల్ల వీరస్వామి, నల్ల ఉమా, రామచందర్, పడమటి కొమురయ్య, షఫీ, మల్లేశ్, అశోక్, సాయిలు, స్వామి, మహేష్, సతీష్‌కుమార్, యాదగిరి, కొమురయ్య, అంజయ్య, శ్రీను, భిక్షపతి, విష్ణుమూర్తి, విక్రమ్, సుధాకర్, పెంటయ్య, ఐలయ్య, మొగులయ్య, రాములు, సోమయ్య పాల్గొన్నారు.

**- సీపీఐ ఆధ్వర్యంలో..:** మండలంలోని కడవెండి గ్రామంలో కామ్రేడ్ నల్లనర్సింహులు జయంతి సందర్భంగా సీపీఐ, ఏఐవైఎఫ్ యువజనసంఘం నాయకులు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జీడి ఎల్లయ్య, సీపీఐ దేవరుప్పుల మండల కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోత్కుపల్లి సుజిత్, దండంపల్లి దాస్, జెరిపోతుల రాజు, భువనగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో గౌడ నిర్మల్ పోస్టర్ ఆవిష్కరించిన మోకుదెబ్బనేతలు

*కొడకండ్ల, అక్టోబరు 2 ప్రభాతవార్త :* మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో సోమవారం గౌడ జనహక్కుల పోరాట సమితి(మోకుదెబ్బ) ఆధ్వర్యంలో మంగళవారం నిర్మల్‌లో నిర్వహించే గౌడ జనగర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ సంఘం నేతలు సోమవారం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌడజనహక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోశాల వెంకన్నగౌడ్, జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన ఉప్పలయ్యగౌడ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరగనున్న మహాసభలలో రాష్ట్రంలోని గౌడ నాయకులు, కులస్తుల పలు సమస్యలపై చర్చిస్తారని, కులస్తులు అందరు భారీగా తరలివచ్చి గౌడల సమస్యలపై చరిచించి సమస్యల సాధనకోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేందుకు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమ్మగాని వెంకటేశ్వర్లు, గుండెబోయిన కిష్టయ్య, బెల్లంకొండ అశోక్, దొంతూరి అజయ్, బొమ్మగాని కుమార్, కృష్ణకుమార్, జనార్దన్, యాదగిరి, నారాయణ, నలమాస సంపత్ పాల్గొన్నారు.

## నల్లనర్సింహులు విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

*పాలకుర్తి, అక్టోబరు 2 ప్రభాతవార్త :* తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్లనర్సింహులు 97వ జయంతి సందర్భంగా మండలకేంద్రంలోని బస్టాండ్ సర్కిల్ వద్ద నల్ల నరసింహులు విగ్రహ ప్రతిష్ఠాపనకు సోమవారం భూమిపూజ చేసి నల్ల నరసింహులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల సారయ్య, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, ఎమ్మార్వో టి.వెంకటేశ్వర్లు, నల్లనరసింహులుకుమార్తె అరుణక్క, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, సర్పంచ్ వి.యాకాంతరావు, పురుషోత్తం, ఎండి.సర్వర్‌ఖాన్, రాజేశ్వరి, శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, రాపోలు సత్యనారాయణ, కరుణాకర్, రఘు, కృపాకర్, సుదర్శన్, మార్గం లక్ష్మీనారాయణ సోమేశ్వరరావు సోమ్మల్లయ్య, చిరంజీవి, తిరుపతి, సుధాకర్, నరేష్, శ్రీరామ్, వెంకటేశ్వర్లు, సత్తయ్య, బైరు భార్గవ్, వాసుదేవ్, సోమనారాయణ, అశోక్, మార్కండేయ అనిల్, గట్టయ్య, కత్తుల యాకయ్య, దామోదర్ పాల్గొన్నారు.

**- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నల్లనర్సింహులు జయంతి వేడుకలు..:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్లనర్సింహులు 97వ జయంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలకేంద్రంలో నల్లనర్సింములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, జలగంకుమార్, బైరు భార్గవ్, గోనె మహేందర్, బాలరాజు, చంద్రయ్య, ఐలేష్ పాల్గొన్నారు.

## స్వామినాథ్‌కు నివాళులర్పించిన రైతుసంఘం

*జఫర్‌గడ్, అక్టోబరు 2 ప్రభాతవార్త :*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వామినాథ్ కమిటీ అమలు చేయాలని రైతుసంఘం డిమాండ్ చేశారు. సోమవారం జఫర్‌గడ్ మండలకేంద్రంలోని రైతుసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఎస్ స్వామినాథ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళుల్పించారు. ఈసందర్భంగా తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య మాట్లాడుతూ హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథ్‌సిఫార్సులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్‌చేశారు. రైతుసంఘం నాయకులు నక్క యాకయ్య, రైతుసంఘం మండల కార్యదర్శి కాట సుధాకర్, యాక నాదం, సుదర్శన్, ఎల్లయ్య, మల్లయ్య, లక్ష్మీనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు మాతృవియోగం

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 2 ప్రభాతవార్త :* మండలంలోని చాగల్లు గ్రామానికిచెందిన కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు చేపూరి వినోద్, చేపూరి చిరంజీవిల మాతృమూర్తి సుగుణ అనారోగ్య కారణాలతో సోమవారం మృతిచెందారు. ఈమేరకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు ఆమె కుమారుడు ఇమాన్యుయల్ రాజు సుగుణ పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు నక్కపాపయ్య, మండల యూత్ అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు నలిమేల ఏలియా, ఘన్‌పూర్ గ్రామశాఖ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మండల సీనియర్ నాయకులు సింగపురం సమ్మయ్య, ముప్పిడి శ్రీనివాస్, జోగు రామచందర్ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కేసిఆర్ నాయకత్వంలో మహిళలను అన్ని రంగాల్లో రాణించాలి

**స్వాలంబన, స్వయం ఉపాధికి నిలదొక్కలనేది నా ఆకాంక్ష**
**3 వేల మంది మహిళలకు కుట్టు మిషన్‌ల పంపిణీ**
**హాజరైన ఎంఎల్ఏ గండ్ర, కలెక్టర్ భవేశ్‌మిశ్రా**

*భూపాలపల్లి, అక్టోబర్02, ప్రభాతవార్త*



కేసిఆర్ నాయకత్వంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. జిల్లా వెనకబడిన అభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అడిషినల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందని, ప్రభుత్వం అందించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలను వృత్తి వ్యాపారాలతో పాటు రాజకీయంగా చోటు కల్పిస్తూ అన్ని రంగాల్లో పురుషులకు సమాన హక్కులను కల్పించిందని, రానున్న రోజులలో మహిళలకు రాజకీయాల్లో 33 శాతం రాణించనున్నారని, గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా గతంలో కంటే ఎంతో అభివృద్ధి దిశగా మహిళలు అడుగులు వేస్తున్నారని అన్నారు. ప్రతి మహిళ తన స్వయంశక్తితో సమాజంలో ఉండాలనే సంకల్పంతో ఉచితంగా శిక్షణ కార్యక్రమంను అందిస్తున్నామని అన్నారు. శిక్షణ పొంది ప్రావిణ్యం పొందిన ప్రతి మహిళలకు కుట్టువిషన్ ఇచ్చేలా ప్రణాళికలను రూపోందించటం జరిగిందని, భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలో దాదాపు 3 వేల మంది మహిళలకు కుట్టుమిషన్ అందిస్తున్నామన్నారు. గ్రామీణ మహిళలు కుట్టుమిషన్ ద్వారా స్వయం ఉపాధితో పాటు కుటుంబ పోషనలో కీలకపాత్ర పోషించే అవకాశం ఉంటుందని వెల్లడించారు. గ్రామీణ మహిళలు శిక్షణ పొందటం కోసం దాదాపు కోటి రూపాయలతో భూపాలపల్లి మండలం వజినేపల్లి వద్ద స్కిల్ డెవలప్‌మెంట్ భవనం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

*భూపాలపల్లి, అక్టోబర్02, ప్రభాతవార్త*



బీసీ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని బీసీ జేఏసి జిల్లా అద్యక్షులు సూరం రవీందర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ జిల్లా ఉపాద్యక్షుడు శేఖర్‌నానీ అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో సూరం రవీందర్ మాట్లాడారు. అగ్ర వర్ణకులాల మోచేతి నీళ్ల కోసం ఎదురు చూస్తున్న బీసీ కులస్తులు ఇక నైనా మన బతుకుల కోసం కదలిరావాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాదండి దేవేందర్ మాట్లాడుతూ బీసీల ఆత్మగౌరవానికి అంతిమ రూపమే బీసీల రాజ్యం అని ఉత్తరప్రదేశ్, బీహార్, తమిళనాడు రాష్ట్రాల్లో ఎన్నో పోరాటాలు చేసి బీసీ రాజ్యం ఏలుతున్నారని అన్నారు. అలాగే తెలంగాణలో దొరల గడీలలో బందీలుగా ఉన్న బీసీలను విముక్తి చేసి బీసీ రాజ్యం సాధించే వరకు బీసీ జేఏసీ పోరాటం ఆగదని, ఈ బీసీ కులాలను ఐక్యం చేసి అక్టోబర్ నెలలో బీసీ గర్జన సభ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాద్యక్షుడు చేపూరి ఓదెలు యాదవ్, ఉప్పర సంఘం జిల్లా అద్యక్షుడు రమేష్, సీపీయుఎస్ఐ కార్యదర్శి వావిలాల లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపరితల గనిలో స్వచ్ఛత కార్యక్రమం

*కోల్‌బెల్ట్, అక్టోబర్02, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 ఉపరితల గనిలో సోమవారం స్వచ్ఛత కార్యక్రమం చేపట్టి పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ కోల్ మినిష్టి వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో అక్టోబర్ 2 నుండి 30 వరకు స్వచ్ఛత 3.0ను సింగరేణి వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చింది. అందులో భాగంగా స్వచ్ఛత 3.0 కార్యక్రమంను భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం ఓసీపీ 02 గని ప్రదేశాల్లో నిలువ ఉన్న చెత్తను పరిశుభ్రపరచి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య, ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, గని మేనేజర్ బిక్షమయ్య, సివిల్ ఈఈ బాలరాజు, క్రిష్ణప్రసాద్, కాలేష, నజీర్, రామక్రిష్ణ పాల్గొన్నారు.

## బాపూజీ విగ్రహానికి పూలమాల వేసిన ఓబీసీ నాయకులు

*భూపాలపల్లి, అక్టోబర్02, ప్రభాతవార్త*

మహాత్మగాంధీ జయంతి సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని సుభాస్‌కాలనీలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అద్యక్షుడు దొంగల రాజేందర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహాత్మగాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నాల కొమురయ్య, తాండ్ర హరీష్, అర్జున్, కార్తీక్, సాగర్, చారి, సంతోష్ పాల్గొన్నారు.

## అధికారుల కుట్రలను తిప్పికొట్టాలి

*కోల్‌బెల్ట్, అక్టోబర్02, ప్రభాతవార్త*

11వ వేజ్‌బోర్డులో అధికారుల కన్నా కార్మికులకు ఎక్కువ వేతనం వస్తుందని కోర్టుకు వెళ్లటం పట్ల తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య తీవ్రంగా ఖండించారు. సోమవారం పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు 5 సంవత్సరాలకు ఒకసారి వేతన పెరుగుదల ఉండగా కార్మికులకు 19 నుండి 25 శాతం వరకు పెరిగిందని, అదే అధికారులకైతే 10 సంవత్సరాలకు ఒకసారి 100 శాతం పెరుగుదల ఉంటుందని అన్నారు. ఈ క్రమంలో కార్మికుల వేతనాల విషయంలో వ్యతిరేకించటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారులకు 30 శాతం అనేక అలవెన్స్‌లు ఉండగా , ఇన్‌కంటాక్స్‌లో రాయితీ, విశాలమైన క్వార్టర్స్, ఏసీ సదూపాయాం ఉండగా కార్మికుల విషయంలో కోర్టుకు వెళ్లి స్టే తీసుకురావటం సరికాదన్నారు. కార్మికుల విషయంలో అధికారులు చేసే కుట్రలను ఖండించాలని గట్టయ్య కోరారు. ఈ కార్యక్రమంలో కాసర్ల ప్రసాద్‌రెడ్డి, నామాల శ్రీనివాస్, పోతుల నరసయ్య, చంద్రశేఖర్, జయశంకర్, మధుకర్, చందు తదితరులు పాల్గొన్నారు.



## వంట కార్మికుల సమస్యలు పట్టని ప్రభుత్వం

*భూపాలపల్లి, అక్టోబర్02, ప్రభాతవార్త*



నిరవధిక సమ్మె చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలమైందని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ ఆరోపించారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మహాత్మగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో వంటలు చేసి వండి పెడుతున్న కార్మికులకు బిల్లులు చెల్లించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా బడ్జెట్ విడుదల చేస్తున్నారే తప్ప కార్మికుల అకౌంట్లో డబ్బులు వేయటం లేదని మండిపడ్డారు. 13 రోజుల నుండి నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించటం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెరుగు రమేష్, వరలక్ష్మి, స్వర్ణలత, మల్లమ్మ, రాజేశ్వరి, భవాని, భాగ్య, రజని, రజిత, సుగుణమ్మ, పుష్ప, పద్మ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కులాలను గౌరవించిన ఏకైక నాయకుడు కేసిఆర్


**13 కులసంఘాలకు స్థలం కేటాయంపు**
**హాజరైన ఎంఎల్ఏ గండ్ర, కలెక్టర్ భవేశ్‌మిశ్రా**

*భూపాలపల్లి, అక్టోబర్02, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి కులాన్ని గౌరవిస్తూ వారి ఆత్మగౌరవాన్ని పెంచిన నాయకుడు సీఎం కేసిఆర్ అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం భూపాలపల్లి ఇల్లందు క్లబ్ హౌజ్‌లో ఏర్పాటు చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల భవన నిర్మాణాల కోసం భూ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రాతో కలసి 13 కుల సంఘాలు ముదిరాజ్, గౌడ్, యాదవ, పద్మశాలి, ఉప్పర, బోయ, వాల్మీకి, నాయిబ్రాహ్మణ, వడ్డెర, పూసల, కుమ్మరి, ఆరే, పెరుక, మాల, నాయికపోడు కులాలకు భూ పట్టాలను అందించారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్మగాంధీ జయంతి సందర్భంగా కుల సంఘాలకు భూపంపిణీ చేయటం శుభసూచికం అన్నారు. సాధించిన 75 ఏళ్ల స్వతంత్ర్య భారతదేశంలో అన్ని కులాలను గౌరవించుకోవటం గొప్ప నాయకుడు కేసిఆర్‌కు సాధ్యమని, బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సాగుతున్న ప్రభుత్వం అని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో అన్ని కులాలకు 5 ఎకరాల స్థలంను కేటాయించటం జరిగిందని, ప్రతి కుల సంఘ నిర్మాణాలకు రూ. 10 లక్షల చొప్పున నిధులను కేటాయిస్తామని, అందరి సహకారంతో ఎంఎల్ఏగా గెలిచిన అనంతరం పెద్ద కులాలకు, చిన్న, మధ్య తరహా కులాలకు 50 లక్షల చొప్పున నిధులను కేటాయిస్తామని వెల్లడించారు. అన్ని కులాలకు ఆర్ధిక చేయూత అందించేలా ముదిరాజ్‌లకు చేప పిల్లలకు పూర్తి స్థాయి సబ్సిడితో, యాదవులకు గొర్లు, నాయి బ్రాహ్మణులు, రజకులకు 200 యూనిట్‌ల ఉచిత విద్యుత్‌ను అందించేలా చర్యలు తీసుకున్న ఘనత కేసిఆర్‌కు దక్కుతుందన్నారు. ఒక్కసారి ఓటు వేస్తే 5 ఏళ్ల ప్రభుత్వం ప్రజల సమగ్ర అభివృద్ధికి పనిచేస్తున్నామని, మరో అవకాశం బిఆర్ఎస్ పార్టీకి కల్పించాలని, సాగుతున్న సంక్షేమంను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, 13 కుల సంఘాలకు చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు.

# ఘనంగా గాంధీజయంతి వేడుకలు



**మహబూబాబాద్, అక్టోబర్02, ప్రభాతవార్త**

భారత జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలను సోమవారం జిల్లాకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ 154వ గాంధీజయంతి సందర్భంగా గాంధీపార్కులో ఉన్న మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో సత్యం, అహింస మార్గం ఎంచుకొని మనందరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని మంత్రి కొనియాడారు. గాంధీజి బోధనలు ప్రపంచ నాయకులకు స్ఫూర్తిదాయకమని పెర్కొన్నారు. మహాత్మగాంధీ జయంతి రోజున బాపూజిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చిన గొప్ప దార్శనికుడు గాంధీజి అని అన్నారు. ఆరోజు బ్రిటిష్ పాలన నుండి భారతదేశ విముక్తి కోసం తెలంగాణ సాధన కోసం ప్రజలందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి ఎవరితో సాధ్యం కాని బంగారు తెలంగాణను సాధించారని మంత్రి పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిచైర్‌పర్సన్ కుమారి ఆంగోతు బిందు, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పి చంద్రమోహన్, తహశీల్దారు ఇమ్మానియేల్, జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్, బాలరాజు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, కమీషనర్ ప్రసన్నరాణి, మున్సిపల్ డిఈ ఉపేందర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## గాంధీజిది అహింసా మార్గం



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్02, ప్రభాతవార్త**

సత్యం, అహింసా మార్గంలో భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన మహనీయుడు మహాత్మగాంధీ అని జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని గ్రంథాలయసంస్థలో గాంధీజి 154వ జయంతి వేడుకల సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సత్యమేవ జయతే అనే విశ్వాసంతో ప్రేరణగా దేశ ప్రజలకు గాంధీజి అందించిన ఆశయాలు, సిద్ధాంతాలు, కార్యాచరణ, విజయాల స్ఫూర్తి తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ, అనంతరం స్వరాష్ట్ర ప్రగతి ప్రస్థానంలో ఇమిడి ఉన్నాయన్నారు. స్వీయ నియంత్రణ అనుసరణతో ముందుకు సాగడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయసంస్థ పాలకమండలి సభ్యులు పెద్ది సైదులు, లైబ్రేరియన్ విజయేందర్, సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, భూలక్ష్మి, ఆర్.సి విజ్ఞాన్, గొడుగు శ్రీనివాస్, రవి, అరుణ, ప్రియాంక, నర్సయ్య, శర్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**మరిపెడ, అక్టోబర్02, ప్రభాతవార్త**

ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితాలను గడిపేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపాలిటి కమీషనర్ ఏ.రాజు అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛ సర్వేక్షన్ 2023స్వచ్ఛత హి సేవాలో భాగంగా కార్గిల్ సెంటర్‌లో జ్యోతిబాపులే, బిసి పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించి విద్యార్థినిలచే మాస్‌ర్యాలీ, మానవహారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మనం నివసించే ఇంటితోపాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలన్నారు. కాలుష్య నివారణ, మొక్కల పెంపకంపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మాసిబ్బంది, బిల్ కలెక్టర్లు, శానిటరి ఇన్‌స్పెక్టర్లు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నాగలక్ష్మికి మధర్‌థెరిస్సా పురస్కారం



**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్02, ప్రభాతవార్త**

మహబూబాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త మక్కాల నాగలక్ష్మి మధర్‌థెరిస్సా సేవా పురస్కారం అందుకున్నారు. హైద్రాబాద్ నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా శిఖరం ఆర్ట్ థియేటర్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి ఏపి పూర్వ చీఫ్‌విప్, మాజీ ఎమ్మెల్యే రుద్రరాజు పద్మరాజు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు అన్నింటిని మించి విజయం సాదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానవహక్కుల పరిరక్షణ ప్రజా సమితి వ్యవస్థాపకులు హైమావతి, కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి



**మరిపెడ, అక్టోబర్02, ప్రభాతవార్త**

వసతి గృహాల్లోని విద్యార్థులకు ప్రభుత్వం నిర్ధేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని బిసి బాలుర, బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరుపట్టిక, స్టాక్ రిజిస్టర్, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు బెడ్‌షిట్‌లు, నోట్‌బుక్‌లు, ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డెన్లు సానికంగా ఉండి పిల్లలను కన్నబిడ్డల్లా చూసుకోవాలన్నారు. పిల్లలకు సాధారణ నీరు కాకుండా మినరల్ వాటర్ ఇవ్వాలన్నారు. సీజనల్ వ్యాదులు ధరిచేరకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచామన్నారు. చదువుతోపాటు క్రీడలు, జనరల్ నాలెడ్జ్‌పై దృష్టిపెట్టి కన్న తల్లిదండ్రులకు, చదువులు నేర్పిన గురువులకు మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పెద్దబోయిన వీరబాబు, వార్డెన్‌లు ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శమూర్తి జాతిపిత గాంధీజి



**మరిపెడ, అక్టోబర్02, ప్రభాతవార్త**

భారతజాతిపిత క్ గాంధీని ఆదర్శంగా తీసుకొని యువతి యువకులు ముందుకు సాగాలని మున్సిపాలిటి చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో గాంధీ 154వ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. బ్రిటిషు పాలకులను దేశం నుండి తరిమికొట్టేందుకు అహింసా మార్గాలలో, శాంతియుతంగా పోరాటాలు చేసి స్వతంత్ర్యాన్ని సాదించడంలో కీలకపాత్ర పోషించాడన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఏ.రాజు, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపాలిటి సిబ్బంది పాల్గొన్నారు.

## యువత మహాత్ముని అడుగుజాడల్లో నడవాలి



**మహబూబాబాద్ రూరల్, అక్టోబర్02, ప్రభాతవార్త**

నేటి యువత మహాత్ముని అడుగుజాడల్లో నడవాలని మహబూబాబాద్ వైస్ఎంపిపి ఎల్ది మల్లయ్యగౌడ్ అన్నారు. మండలంలోని అమనగల్ శివారు గుండాలగడ్డలో సోమవారం గాంధీ జయంతి సందర్భంగా గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలకులను సత్యం, అహింసా, శాంతి మార్గాలతో ఎదుర్కొన్న మహనీయుడు గాంధీజి అని కొనియాడారు. నేడు ప్రజల్లో అశాంతి, హింసా నెలకొందని వాటి నుండి యువతీ యువకులు దూరంగా ఉంటూ గాంధీజి చూపిన బాటల్లో నడుస్తూ శాంతి, అహింసా ఉండేలా సమాజాన్ని తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లూనావత్ పద్మ, పూజారి మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ యాదవ్, స్పందనరెడ్డి, గ్రామస్థులు దామోదర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సాయిలు, శ్రీను, రాజారాం, పాండు, రెడ్యా, మేఘ్య పాల్గొన్నారు.

## ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపిన గాంధీజి

**మహబూబాబాద్, అక్టోబర్02, ప్రభాతవార్త**



ప్రపంచ దేశాలకు సత్యం, అహింసా మార్గాలను చూపిన మహనీయుడు మహాత్మగాంధీజి అని జిల్లా ఎస్పిచంద్రమోహన్ అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా ఎస్పి కార్యాలయంలో గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. భారతదేశంలో స్వతంత్ర్య ఉద్యమకారులను ఏకతాటిపైకి తెచ్చి అహింసతో దేశానికి స్వాతంత్ర్యం సాదించి పెట్టి అహింసావాదంతో ఏదైనా సాదించవచ్చని నిరూపించారని గుర్తుచేశారు. దేశ పౌరులు గాంధేయమార్గంలో నడుచుకోవాలని గాంధీ చూపినబాటలో పోలీసు విదులు నిర్వర్తించి ప్రజలకు పోలీసు సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లియాఫి యూనియన్ ఆవిర్భావ వేడుకలు

మహబూబాబాద్, అక్టోబర్02, ప్రభాతవార్త

భారతీయ జీవితభీమా సంస్థలో లియాఫి(లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెన్సీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) యూనియన్ 1964అక్టోబర్02న ఆవిర్భ వించి నందున సోమవారం జీవిత భీమా సంస్థకార్యాలయం ఎదుట యూనియన్ జెండా ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు. బాంచ్ ఎస్‌బియం వెంకటేశ్వర్లు గాంధీవిగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. లియాఫి ఏజెంట్‌లకు, సంస్థకుమధ్యవారధిగా కొనసాగుతూ ఏజెంట్‌లకు సమస్యలు వచ్చినప్పుడు యూనియన్ సమక్షంలో పరిష్కారం లభిస్తుందన్నారు. ఏజెంట్‌ల హక్కుల కోరకు అనేక పోరాటాలు చేసి సాదించుకోవడం జరిగిందన్నారు. ఏజెంట్‌ల గ్రాట్యూవిటిరూ.3 లక్షల నుండి5లక్షలకు పెరిగిందని, ఏజెంట్‌ల గ్రూప్ ఇన్సూరెన్స్ 12లక్షలనుండి15లక్షలకు పెరిగిందని గుర్తుచేశారు. అనేక సౌకర్యాలను లియాఫి యూనియన్ పోరాడి సాదించిందన్నారు. ఏజెంట్‌ల హక్కులకు భంగం కలిగిస్తే లియాఫి యూనియన్ వెన్నంటు ఉండి వారికి న్యాయం జరిగే వర కు పోరాడుతుందన్నారు. సంస్థలో అతిపెద్ద యూనియన్‌గా లియాఫి గుర్తింపు పొందిందన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఏజెంట్ మిత్రులు ఎక్కువ మొత్తం లో పాలసీలు తెచ్చి మంచి వ్యాపారం చేయాలని, తద్వారా మీ ఆదా యం రెట్టింపు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ బాధ్యు లు బ్రాంచ్ అధ్యక్షుడురాంచందర్, జోనల్ జాయిం ట్ సెక్రటరీ వై.శ్రీరాములు, డివిజన్ ట్రెజరర్ బి.శ్రీని వాస్, రంగనర్సింహరావు, ఈశ్వ ర్‌కుమార్, పురషోత్తం, బి.ఐలయ్య, ఆర్.ఐల య్య,రబ్బాని, జైపాల్‌రెడ్డి,రమేష్,కలీం పాల్గొన్నారు.

# అభిప్రాయం మేరకే అధ్యక్షుని ఎన్నిక జరుగాలి

నెల్లికుదురు,అక్టోబర్ 2,ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ మాగ్రామం బ్రాహ్మణకొత్తపెల్లిలో బలంగా ఉందని,బలంగా ఉన్న పార్టీలో పదువులకోసం అనేక మంది పోటీపడ్తారని,ఈ క్రమంలో పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకే అధ్యక్షుని ఎన్నిక జరుగాలని,కానీ ఇదేమి లేకుండా కేవలం పేర్లను రాసుకుని గ్రామశాఖ అధ్యక్షుని ఎన్నిక చేస్తున్న విధానాన్ని తాము వ్యతిరేఖిస్తున్నామని గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు పెరుమాండ్ల మల్లేషం గౌడ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జెల్ల యాకయ్యలు కమిటీలు వేస్తున్న మండల పార్టీ అధ్యక్షుని పనితీరుపై తీవ్రంగా మండిపడ్డారు.సోమవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ....గ్రామాల్లో కమిటీలు వేసెముందు మండల నాయకులు గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి మేజారిటీ కార్యకర్తల అభిప్రాయం మేరకు ఎన్నికచేయాలన్నారు.గ్రామంలో పార్టీ కార్యకర్తలకు పెద్దదిక్కుగా సీనియర్ నాయకుడిగా ఉన్న మల్లేషంకు తెలియకుండా అధ్యక్షున్ని ఎన్నుకున్నామనడం విడ్డూరం అన్నారు.పార్టీ అభివృద్ధికి,ప్రజల్లో ఉన్న కార్యకర్తలకే పదువులు ఇస్తే పార్టీ బలోపేతం అవుతుందన్నారు.కానీ ఇలాంటి కుయ్యుత్తులు మానుకుని,పార్టీ గెలుపుకు పాటుపడాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చెన్నబోయిన శ్రీనివాస్,మైనార్టీ జిల్లా ఆర్గనైజర్ ఇస్మాయిల్,గ్రామ ఉపాధ్యక్షులు తాళ్ళ సతీష్,ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల ప్రదీప్,కార్యకర్తలు నలమాస అంజయ్య,సింగారపు సుజిత్,పెరుమాండ్ల మహేష్,పెరుమాండ్ల కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అంగన్‌వాడీలపై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

నెల్లికుదురు,అక్టోబర్ 2,ప్రభాతవార్త



అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వం మొండి నిర్లక్ష్య వైఖరి వీడి,సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ఏఐటియుసీ జిల్లా అధ్యక్షులు అజయ్ సారధి డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో గత 22రోజులుగా అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని సందర్శించి,సంఘీభావం తెలిపినంతరం మాట్లాడుతూ....పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,ఆరోగ్య బీమా వంటి ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.తక్షణమే ప్రభుత్వం స్పందించకపోతే తదుపరి కార్యచరణతో మరింత ఆందోళన కార్యాక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ క్యాక్రమంలో ఏఐటియుసీ జిల్లా కార్యదర్శి నవీన్,సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు,జిపి వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి బొల్లం ఎల్లయ్య,అంగన్‌వాడీలు లక్ష్మినర్సమ్మ, వీరలక్ష్మి, వెంకటలక్ష్మి,పద్మ,రాజ్యలక్ష్మితోపాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

పెద్దవంగర, అక్టోబర్ 02, ప్రభాతవార్త

మండలంలోని కాన్వాయిగూడెం గ్రామంలో పాలకుర్తి కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండలకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షునిగా కొండ మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా తండాల యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా ఇడబోయిన రాము, కోశాధికారిగా రామ్మూర్తి, బిసి సెల్ అధ్యక్షునిగా కుమార్, ఎస్టిసెల్ అధ్యక్షునిగా భూక్య మురళి, ఎస్సి సెల్ అధ్యక్షునిగా చింతల వెంకటేష్, కిసాన్‌సెల్ అధ్యక్షునిగా తండాల కమలాకర్, మహిళా అధ్యక్షురాలిగా రేసు అనిత, మహిళ ఉపాధ్యక్షురాలిగా బొమ్మెరబోయిన పద్మ, యూత్ అధ్యక్షునిగా భూక్య రమేష్, కార్యవర్గ సభ్యులుగా రేసు అరవింద్, కాసాని సాయిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, యూత్ నాయకులు, వివిధ గ్రామపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ వ్యక్తి మహాత్మా గాంధీ

-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

గణపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

దేశం గర్వించదగ్గ వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. మండలంలోని చెల్పూర్‌లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రధాన రహదారిపై ఉన్నటువంటి గాంధీ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకల్లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..స్వతంత్ర పోరాటంలో జాతిపిత మహాత్మా గాంధీ బ్రిటీష్ వారిని ఎదిరించ, అన్ని కులాలను పోరాటానికి ఏకం చేశారన్నారు. ప్రపంచంలో అహింస మార్గాన్ని వ్యతిరేఖంగా మహాత్మా గాంధీ కృషి చేశారని తెలిపారు. చెట్పూర్ సర్పంచ్ నడిపెల్లి మధుసూదనా రావు, గ్రంధాలయ ఛైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోలసాని లక్ష్మీనరసింహ రావు, పంచాయతీ కార్యదర్శి ముగ్గుర హేమంత్ గౌడ్, మాజీ సర్పంచ్ కొత్త పద్మ-వెంకన్న, ఎంపిటీసీ పొనగంటి సుధర్మ మల్హాల్ రావు, చెన్నూరి రమ-మధూకర్ పాల్గొన్నారు.

## నేడు పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌లకు వేలం పాట

గణపురం, అక్టోబర్ 2, ప్రభాతవార్త

నేడు మండలకేంద్రంలో గ్రామ పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌లకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ తెలిపారు. వేలంపాటలో పాల్గొనే సభ్యులు రిజిస్ట్రేషన్ స్వంత ఖర్చులతో చేయించుకోవాలని, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎలాంటి బకాయిలు ఉండకూడదని తెలిపారు. వేలం పాటలో పాల్గొనే సభ్యులు 1లక్ష డిపాజిట్, రుసుము 1000రూపాయలు కార్యదర్శికి అందజేయాలని తెలిపారు. వేలంపాట ద్వారా రుసుము స్వాధీనం చేసుకున్న వారు ప్రతి నెల 5వ తారీఖులోపు కిరాయి చెల్లించాలని కోరారు. వేలంపాట మధ్యాహ్నం ఎంపిడిఓ సమక్షంలో నిర్వహించబడుతుందని తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం

నెల్లికుదురు, అక్టోబర్ 2, ప్రభాతవార్త

మండలంలోని మదనతూర్తి గ్రామంలో ఇటీవల మృతిచెందిన సిఆర్‌పిఎఫ్ జవాన్ మొగిళి సుధాకర్ కుటుంబ సభ్యులకు బిఎస్‌ఎఫ్ జవాన్ బాస్కర్,పార మిలిటరీ జవాన్ అందచేసిన ఆర్ధిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ కొమ్ము అనీల్ ఆధ్వర్యంలో సోమవారం రూ.10వేలతోపాటు నిత్యవసర సరుకులు అందచేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోపగాని యాకయ్య,పయ్యావుల బిక్షం,కారోబార్ శ్రీనివాస్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పుట్టిన రోజు వేడుక

ఇనుగుర్తి,అక్టోబర్ 2, ప్రభాతవార్త



దంతాలపల్లి మండలం పెద్దముప్పారంలోని అమ్మఒడి ప్రేమ వృద్ధాశ్రమంలో మండల కేంద్రానికి చెందిన ఇసంపెల్లి జానీ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడ పుట్టిన రోజు వేడుక ఇదే అమ్మఒడి ప్రేమ వృద్ధాశ్రమంలో నిర్వహించుకుని,వృద్ధాశ్రమంలోని వృద్దులకు పండ్లు,బట్టలు,బియ్యంతోపాటు అర్ధిక సహాయాన్ని అందచేశారు. గుజ్జునూరి మణిరత్నం,తమ్మడపల్లి అశోక్, డోనుక నగేష్,సాయి కుమార్,విష్ణు,సురేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో గ్రాఫర్ల పోస్టర్ ఆవిష్కరణ

నర్సింహులపేట,అక్టోబర్ 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియా గ్రాఫర్ల సంక్షేమసంఘం,ఫోటో టెక్ సంయుక్తంగా నిర్వహించే ఎక్స్‌పో పోస్టర్‌ను మండల కేంద్రంలో మండల ఫోటో అండ్ వీడియా గ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈ నెల 6,7,8తేదిల్లో ఎల్బినగర్ కెబిఅర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమానికి అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పంజా సుమన్,కోశాధికారి శ్యామ్ కుమార్,గౌరవ అధ్యక్షులు కడుగుల రవీందర్,మాజీ అధ్యక్షులు సంతోష్,నగేష్,పోటొగ్రాఫర్లు వెంకన్న, యాకన్న, రాంబాబు, వీరేష్, వేణు,సుధాకర్,వెంకట్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

నెల్లికుదురు,అక్టోబర్ 2,ప్రభాతవార్త

అక్టోబర్ 2న గాంధీజయంతిని పురస్కరించు కుని మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు కార్యాలయాల్లో ఘనంగా గాంధీ జయంతిని సోమవారం గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు.కాగ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు ఆధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి,స్థానిక ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్,ఎంపిఓ పార్ధసారధి, పంచాయతీ కార్యదర్శి అమ్జదలీ, సుధాకర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి** : అక్టోబర్ 2 గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు.అయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు దార్ల రాంమూర్తి, గాయపు జయపాల్‌రెడ్డి, ప్రవీణ్, యాకయ్య, అరుణ రామచంద్,నరేష్‌లతోపాటు పంచాయతీ కార్యదర్శులు పాలకవర్గాలు పాల్గొన్నారు.

**పెద్దవంగర**: జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా మండలంలోని చిట్యాల గ్రామంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య గాంధీజి చిత్రపటానికి పలూమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అహింసా, శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందే మార్గాన్ని చూపిన గొప్ప మహనీయుడు మహాత్మగాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈదురు లచ్చమ్మ, జూనియర్‌పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు మంజుల, కొయ్యేడి వీరయ్య, రామ్మూర్తి, రామక్క, మొగులగాని హరీష్, వల్లపు పరమేష్, రాజు, కొల్లూరి నారాయణ, సిఏ మమత తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మునికి ఘనంగా నివాళులు




**గూడూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని సోమవారం గూడూరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో, పలు సంఘాల ఆధ్వర్యంలో మహాత్ముడికి ఘన నివాళులర్పించారు. గూడూరులోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్యసంఘం, వాసవి క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పుస్కరించుకొని పలు కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో అలంకరణ చేసారు. వేదికను కూడా అందంగా అలంకరించారు. పాలాభిషేకం అనంతం ఆయా సంఘాల ప్రతినిధులు గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పులిహోర పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షుడు బొల్లం సాంబమూర్తి, మహేశ్వర్, గౌరిశంకర్, ప్రసాద్, శ్రీనులతో పాటు వాసవి ప్రతినిధులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ అశోక్‌కుమార్ ఆధ్వర్య ంలో, గ్రామపంచాయతి కార్యాలయంలో సర్పంచ్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో గాంధీజి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు. పాలకవర్గ సభ్యులతో కలిసి మేరే దేశ్-మేరే మిట్టి కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్ ఆధ్వర్యంలో గాంధీజి విగ్రహం వద్దకు వెళ్లి అక్కడ ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు వెంకన్న, సమ్మక్క, రాంచందర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో కూడా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీపాల్‌రెడ్డి, యాకుబ్‌పాషా, యాకయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని మట్టెవాడ గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్ఎం వీరులాల్ ఆధ్వర్యంలో గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ సంధ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాలలో కూడా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు.




# ప్రభుత్వ భూమిలో డేరాల తొలిగింపు

**గూడూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త**



మండలంలోని నాయకపల్లి గ్రామంలో ఇళ్ల స్థలాల పంపిణి కొరకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో ఇటీవల గ్రామస్తులు కొందరు వేసిన గుడారాలను సోమవారం తొలిగించినట్లు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. గ్రామంలో కొన్ని రోజులుగా ఈ ఇళ్ల స్థలాల పంపిణి వ్యవహారం వివాదాస్పదమైన విషయం తెలిసిందే. గ్రామంలోని సర్వే నంబర్ 15లో కొన్ని సంవత్సరాల క్రితం (ఉమ్మడి రాష్ట్రంలో) ఇళ్ల స్థలాల పంపిణి కొరకు 4 ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి పెట్టింది. అయితే అప్పట్లో గ్రామానికి చెందిన 78 మందికి ఆ భూమిలో ఇళ్ల స్థలాలు కేటాయించి అధికారిక పత్రాలు కూడా వారికి జారీ చేసినప్పటికీ ఆ తర్వాత గృహనిర్మాణాలు చేయకపోవడంతో ఆ వ్యవహారం ఇంతకాలం పెండింగ్‌లో ఉంది. కొత్తగా ఈ భూమి ద్వారా లబ్ది పొందే వారి సంఖ్య కూడా క్రమంగా పెరుగుతూ వచ్చింది. కాగా ఈ మధ్యకాలంలో ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా రెవెన్యూ అధికారులు దాని చుట్టు ట్రెంచ్ కొట్టించారు. ఆ తర్వాత తాజాగా గృహలక్ష్మి పథకం తెరమీదికి రావడంతో ఇళ్ల స్థలాలపైకి స్థానికుల ధృష్టి మళ్లింది. గ్రామంలో అర్హులైన వారందరికి ఈ భూమిలో ఇళ్ల స్థలాలు కేటాయించాలనే వాదన తెర మీదికి రావడంతో కొద్దిరోజుల పాటు కొనసాగిన వాదోపవాదాల నేపథ్యంలో 154 మందితో జాబితా తయారు చేసినట్లు తెలిసింది. అయితే ఈ భూమిలో మొదట ఇళ్ల స్థలాలు కేటాయించిన 78 మంది ఈ స్థలంపై తమకు మాత్రమే హక్కు ఉందని, ఈ స్థలంలో తమకు మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ కొన్ని రోజులుగా ఆ స్థలంలో కొన్ని డేరాలు వేసి అక్కడే వంటావార్పు చేసుకుంటు ఆందోళనకు దిగారు. ఈ వ్యవహారం ఇలా కొనసాగుతుండగానే తహసిల్దార్ అశోక్‌కుమార్ సోమవారం ఆ స్థలాన్ని సందర్శించి ఇళ్ల స్థలాల పంపిణికి ప్రభుత్వ పరంగా ఎలాంటి చర్యలు చేపట్టకముందే గుడిసెలు వేసే ప్రయత్నం చేయడం సరికాదంటూ వాటిని సిబ్బందితో తొలిగించారు.

## కోమట్లగూడెంలో గాంధీ జయంతి



**గంగారం, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని కోమట్లగూడెం గ్రామంలో అక్కడి యువకుల ఆధ్వర్యంలో సోమవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అహింసే మార్గంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడు దేశ ప్రజలకిచ్చిన అహింసా సందేశం గొప్పదన్నారు. కార్యక్రమంలో దుర్గం శిరీష్, జాడి రవి, జాడి ప్రవీణ్, జాడి లవిన్‌రాజు, తిరుపతి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి

**కేసముద్రం, అక్టోబర్ 2, ప్రభాతవార్త**



కాం గ్రెస్‌పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు ఆధ్వర్యం లో సోమవారం కేసముద్రం మండల కేంద్రంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. పట్టణంలోని గాంధీ సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహాతు ్మడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా అల్లం నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కాలి నడకతో దేశాన్ని చుట్టేసి హింస లేకుండా బానిస బ్రతుకులకు చరమగీతం పాడి దేశాన్ని జాగృతం చేసిన గాంధీజి చిరస్మరణీయుడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, నాయకులు దస్రునాయక్, దయాకర్, సాంబయ్య, వెంకన్న, మురళి, రమేష్, తాజుద్దీన్, వసంతరావు, సంపత్, నవాజ్, మల్లయ్య, సురేష్, రమేష్, రషీద్‌ఖాన్, రాంబాబు, శ్రీను, లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు గణేష్, సుమన్, పాణి తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్రమోడి చిత్రపటానికి పాలాభిషేకం

**కొత్తగూడ అక్టోబర్ 2 ప్రభాతవార్త**



పాలమూరు లో జరిగిన బీజేపీ బహారంగ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ లోని ములుగు జిల్లాకు గిరిజన సెంట్రల్ గిరిజన యూనివర్సిటీ ప్రకటించి, ఆ గిరిజన యూనివర్సిటీకి సమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్సిటీ గా నామకరణం చేసి నిర్మాణంకు 900 కోట్లు ప్రకటించిన సందర్భంగా మండల కేంద్రంలో అంబెద్కర్ విగ్రహం వద్ద నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షులు వాసం మునీందర్, మానుకోట జిల్లా అధ్యక్షులు మీరెడ్డి నరేందర్, బీజేపి గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్‌నాయక్, బీజేపీ కో కన్వీనర్ భూపతి తిరుపతి, యాదగిరి మురళీ, శ్రీశైలం, తోటకూరి మధు, వజ్జ రవి, తుపాకుల పరుశురామ్, రూప్లా నాయక్, గంగపురం బిక్షపతి, కల్తి సతీష్, సిరబోయిన యాకయ్య, బానోత్ హరిలాల్, పెనుక రామయ్య, మోకాళ్ళ శివకుమార్, ఆంగోత్ నరేష్, సారంగపాణి, వజ్జ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనేతరుల ఓట్లకోసం పాకులాట సిగ్గుచేటు

**కొత్తగూడ అక్టోబర్ 2 ప్రభాతవార్త**

వలస వాద గిరిజనేతరులు ఆదివాసీ ప్రాంతం లో అక్రమంగా ఉంటూ చట్ట విరుద్ధంగా ఓటు హక్కును పొందిన వారి ఓట్లకోసం ములుగు నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలబడే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దనసరి అనసూయ, బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా జెడ్పీచైర్మన్ బడే నాగజ్యోతిలు ఆదివాసీల ప్రాంతంలో గిరిజనేతరులకు పోడు భూముల పై హక్కులు కల్పించాలని బహిరంగంగా మెమోరాండాలు మండల ఉన్నత అధికారలుకు ఇస్తూ డిమాండ్ చేస్తూ ఆదివాసీల మనోభావాలను దెబ్బతీయడం సిగ్గు చేటని ఆదివాసీ హక్కుల పోరాట సమితీ తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయితీ ఆవరణ విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము ఈ చర్యను ఖండిస్తున్నామన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే సీతక్క ఆదివాసీల హక్కులు, చట్టాలు బ్రిటీష్ కాలంలో చేసినవని హేళన చేస్తూ వాటిని సవరణ చేస్తూ గిర్జనేతరులకు ఆదివాసీ ప్రాంతంలో హక్కులు కల్పించాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందని తాను ఒక ఆదివాసీ సామాజిక వర్గం అయినందునే రాజకీయంగా గుర్తింపు వచ్చిందనే వాస్తవం ను మర్చిపోయి కూర్చున్న కొమ్మనే నరుకుంటున్న చందంగా ఉందని తమ రాజకీయ స్వార్థం కోసం షెడ్యూల్ ప్రాంత హక్కులను కాలరాయాలనే దురుద్దేశంతో మసలుకోవడం ఆదవాసీ సమాజంకు మంచిది కాదని, బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి సైతం ఇంకా ఏమీ లేకముందే తాను ఎమ్మెల్యే ను అయితే గిరిజనేతరుల కోరికలను తీరుస్తానంటూ ఉత్తర ప్రగల్బాలు పలకడం ఆదివాసీ జాతీ అస్తిత్వంను కించపర్చే విధంగా ఉందని గిరిజనేతరుల పల్లకి మోస్తున్న వీరిద్దరూ ఆదివాసుల వైపా కాదా స్పష్టం చేయాలని అన్నారు. అసలు మీరు ఆదివాసీలకు ఏ రకంగా ఉపయోగపడ్డారో ఏమి చేశారో చెప్పాలని వీరు ఓట్లకోసం వస్తే ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు మహిళలు నిలదీయాలని ఇకనైనా ఆదివాసీ జాతి ఆత్మగౌరవం ను తాకట్టు పెట్టే విధానాలు మానుకోవాలని లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెపుతామని అన్నారు. ఈ సమావేశంలో సిద్దబోయిన లక్ష్మినారాయణ, కుంజ నర్సింగారావు, అల్లెం జంపయ్య, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఘనంగా గాంధీ జయంతి ఉత్సవాలు

**కొత్తగూడ అక్టోబర్ 2 ప్రభాతవార్త**



మండలంలోని దుర్గారం గ్రామపంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి మల్లెల కళ్యాణి ఆధ్వర్యంలో గ్రామస్తులు, జీపి సిబ్బంది, విద్యార్థులతో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి 154వ జయంతిని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి స్వచ్ఛ హీ సేవ కార్యకమంలో కార్మికుల సేవలు ఉన్నతమైనవని సిబ్బందిని గుర్తించి వారకి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నరేష్, పరమేష్, అంగన్వాడీ టీచర్, ఆశలు గ్రామస్తులు పాల్గొన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి సుమన్ అధ్యక్షతన ఉపసర్పంచ్ ఈసం నరేష్ ఆధ్వర్యంలో జాతిపిత మహత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం నరేష్ మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది మంది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు మన జాతిపిత, మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జీపి సిబ్బనంది పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ స్థలంలో గాంధీ 154వ జయంతి సంధర్భంగా రాష్ట్ర కమిటీ నాయకులు చల్లా నారాయణరెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహంచారు. ఈ కార్యక్రమంలో డీసీసీ సభ్యులు బానోతు రూప్‌సింగ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుకరబోయిన మొగిళీ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ యూత్, సోషల్‌మీడియా కమిటీల ఎన్నిక

**కేసముద్రం రూరల్, అక్టోబర్ 2, ప్రభాతవార్త**

మండంలోని దన్నసరి, వెంకటగిరి, కాట్రపల్లి, భవానిగడ్డతండాల్లో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తోనుపునూరి సాయికృష్ణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ యూత్, సోషల్‌మీడియా కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి, మాజీ మండల యూత్ అధ్యక్షుడు శతకోటి నరేష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి పాయిరాల శరత్‌యాదవ్, బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షుడు కొమ్ము రాహుల్, మండల యూత్ ఉపాధ్యక్షుడు ఎదునూరి నరేష్, కోశాధికారి కాసు సాయి యాదవ్‌లు పాల్గొని సమన్వయ పరుస్తూ నూతనంగా ఎన్నుకోబడిన కమిటీలకు మూడవసారి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను, మహబూబా బాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌ను మూడవసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్‌తోనే రైతుల సంక్షేమం

## -ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట/నల్లబెల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త

బిఆర్ఎస్‌తోనే రైతుల సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయాన్ని పండుగల మార్చిన ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందని, రైతుల సంక్షేమం, వారి ఆర్థికాభివృద్ధి ఒక్క బిఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. భారతదేశ చరిత్రలో తొలిసారి ఇన్పుట్ సబ్సిడీ ద్వారా నష్టపోయిన రైతులకు ఇస్తానని ఆనాడు ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు సోమవారం నర్సంపేట నియోజకవర్గంలో ఇన్పుట్ సబ్సిడీ(నష్టపరిహార) చెక్కులను అందించే ప్రక్రియ కొనసాగుతుంది. అందులో భాగంగా నల్లబెల్లి, నర్సంపేట మండలాలకు గాను రూ.3



కోట్ల 2 లక్షల ఇన్పుట్ సబ్సిడీ చెక్కులను నష్టపోయిన బాధిత రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఇన్పుట్ సబ్సిడీ చెక్కుల వివరాలు. నల్లబెల్లి మండలం, మేడిపల్లి క్లస్టర్ గ్రామాల వివరాలు(మేడపల్లి, రాంపూర్, కన్నారావుపేట, నాగరాజుపల్లి, రుద్రగూడెం, గోవిందాపూర్). మొత్తం పంట నష్టం 1411 ఎకరాలు, మొత్తం రైతులు 1571 మంది, చెక్కుల మొత్తం రూ.2 కోట్ల లక్ష. నర్సంపేట మండలం, ముత్తోజీపేట క్లస్టర్ గ్రామాల వివరాలు(ఇటుకాలపల్లి, ఇప్పల్ తండా, ఆకుల తండా, రాజుపేట, ఏనుగుల తండా, ముత్యాలమ్మ తండా, ముత్తోజిపేట), మొత్తం పంటనష్టం 941 ఎకరాలు, మొత్తం రైతులు 951 మంది, చెక్కుల మొత్తం రూ. కోటి 1 లక్ష. ప్రత్యేక చొరవతో ఇన్పుట్ సబ్సిడీ ద్వారా చెక్కులను అందజేసిన సీఎం కేసీఆర్‌కి, స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ఈ సందర్భంగా నర్సంపేట రైతాంగం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జెడ్పిటిసి, పిఏసిఎస్ చైర్మన్లు, వ్యవసాయ ఉద్యానవన శాఖాధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, రైతులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అసమ్మతి బుసకొట్టినా సాధ్యం కాలే

## చేసేదిలేక వెనుదిరిగారు

ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్

కెసిఆర్ మరల సిట్టింగ్‌లకే అవకాశం ఇవ్వడంతో అసమ్మతి నేతలు తిరుగుబాటు ఎగిరేసి నేరుగా కొందరు మంత్రి హరీష్‌రావు వద్దకు పోయి తమ గోడును విన్నవించడమేగాక తిరిగి పాత వారినే బరిలో ఉంచితే పార్టీకి నష్టం వస్తుందని ఓడిపోవడం ఖాయమని అందుకే వారి స్థానంలో కొత్తవారికి అవకాశం ఇస్తే గెలిపించుకొని తీసుకుని వచ్చె బాద్యత మాదేనని మొరపెట్టుకున్నారు. ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే హరిప్రియనాయక్‌ను మార్చి కొత్త వారికి ఇవ్వాలి 10మంది పేర్లను సూచింగా అందులో మహబూబాబాద్ ఎంపి కవిత పేరును కూడా చెప్పారు. మంత్రిని కలిసినవారిలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ బయ్యారం యంపిపి సొసైటి చైర్మన్ యంపిటిసి సొసైటి డైరెక్టర్ గార్ల సొసైటి చైర్మన్‌లతో పాటు 20మంది సర్పంచ్‌లు ఇంకా కీలక నేతలు ఉన్నారు. ఈ సమయంలో ఎంపిలు ఇద్దరు రవిచంద్ర, మాలోత్ కవితలు ఉండటం విశేషం అయితే ఒక్కరిని కదిలిస్తే అనేక చోట్లనుండి ఈడిమాండ్ పెరిగేఅవకాశం ఉండటంలో మంత్రి మీ సమస్య ఉంటే చెప్పండి పరిష్కరిస్తా కాని మార్చడం సాద్యంకాదనే విషయాన్ని మంత్రి చెప్పినట్లుగా తెలిసింది, ఏమైనా ఉంటే ఎమ్మెల్యేతోనే చెప్పుకోవాలని ఒకవైపు చెప్పిన మంత్రిఅదే సమయంలో ఏమ్మెల్యేకు ఫోన్‌చేసి అసమ్మతి లేకుండా చూసు కోవాలని దానికి సంబందించి మీరే అస్మతి నేతలతో మాట్లాడి సర్దుబాటు చేసుకోవాలని సూచినట్లుగా తెలిసింది దీంతో అసమ్మతి నేతలు ఒక్కసారిగా కంగుతిన్నారు. సాద్యంకాదనే అబిప్రాయముకు వచ్చిన అస్మతి నేతలు చేసేది లేక తిరిగి వచ్చారు. ఈతిరుగుబాటు చేసిన వారు రాజీపడి పార్టీ అభ్యరిగెలు పుకోసం పనిచెయ్యడమైనా చెయ్యాలి లేదంటే మరోపార్టీలోనైనా చేరాల్సి ఉంటుంది.



ఇల్లందు నియోజక వర్గంలోని అసమ్మతి నేతలు ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి. ఇక మానుకోట లో కూడా అసమ్మతి రగులు తున్నది. ఇప్పటికే అనేక మండ లాలలో అసమ్మతినేతలు శంకర్‌నాయక్ వద్దు కొత్తఅభ్యర్ధి ముద్దు అనే నినాదంలో సమావేశాలు పెట్టినా, కెసిఆర్ ఇవి ఏమి పరిగణలోకి తీసుకోలేదు ఈఅసమ్మతి వెనక ఎమేల్సీ తకెళ్లపెల్లి రవిందర్‌రావు ఉన్నాడని అయన మద్దతుదారులే రోడ్డు ఎక్కారుఅనేది అవతలి వారి అరోపణ. దానికి బలం చేకూరేవిదంగా ఎమ్మెల్సీ మీటింగ్ పెట్టిఎవ్వరు తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దనే తాను మీ అసమ్మతిని అదిష్టానం దృష్టికి తీసుకుని పోతానని చెప్పిన తర్వాత కూడా అసమ్మతి అగటంలేదు. చివరికి ఏదశకు పోయిందంటే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అనుచరులపై పోలీసుల కేసుదాక వెళ్లింది. ఈలాంటి సమయంలో దెబ్బతిన్న వాళ్లు ఎలా ఎమ్మెల్యే గెలుపుకోసం పనిచేస్తారో అనేది అనుమానమే ఎమ్మెల్యే కూడా వారితో రాజీ కోసం ప్రయత్నం చేసినట్లుగా కనిపంచడంలేదు వారితో ఏమి కాదనే అబిప్రాయంకు రావడంవల్లనే పట్టించుకోవడం లేదు తిరిగి తనను వ్యతిరేకిస్తు వారిపై కేసులు నమోదు చేయిస్తున్నాడు ఒక భూమి విషయంలో ముగ్గురిపాత్ర ఉంటే ఇద్దరు తనకు అనుకూలంగా ఉన్నవారిని వదిలి వ్యతిరేకంగా ఉన్న అతనిపై కేసును నమోదు చేయించాడనే అరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో పోలీసులు కూడా పక్షపాతంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నవి. శంకర్‌నాయక్‌కు వ్యతిరేకంగా అదిష్టానంను కలిసినా ప్రయోజనం ఉండకపోవచ్చు ఎందుకంటే శంకర్‌నాయక్ ఇప్పటికే ప్రచారంలో దూసుకు పోతుండు. ఇక అసమ్మతి నేతలు అవకాశం కోసంఎదురుచూసుడు తప్పా, అభ్యర్ధిని మార్చమని చెప్పినా సాద్యం కాని పరిస్థితి ఇలాంటి సమయంలో రాజీపడి పనిచేసిస్తారో లేదంటే మరోదారి చూసు కుంటారో చూడాలి. ఇక డోర్నకల్ విషయంలో కూడా అసమ్మతి రాగం ఉంది ఇక్కడ మంత్రి సత్యవతి అనుచరులు అసమ్మతి రాగాలు వినిసిస్తున్నారు. రెడ్యాను మార్చడం సాద్యం కాదు ఉండాలా వద్దా అనేది వాళ్లె నిర్ణయించుకోవాల్సిందే అసమ్మతి నేతలకు అధిష్టానం నుండి అనుకూల సంకేతాలు రాకపోవండంతో దిక్కుతోచని స్థితికి నెట్టబడ్డారు. వ్యక్తులు కాదు పార్టీయే ముఖ్యం అనుకుంటే పార్టీ ప్రకటించిన అభ్యర్దుల గెలుపు కోసం కృషిచెయ్యాలి లేదంటే అత్మను చంపుకోలేక పోతే మరోదారి చూసుకోవడమే ఏ దారిన నడుస్తారో చూడాలి. కాని అధిష్టానం మాత్రం అసమ్మతినేతల మొరను పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించలేదు.

# నల్ల నరసింహులుకి నివాళులర్పించిన మంత్రి ఎర్రబెల్లి

హన్మకొండ, ప్రభాతవార్త



హన్మకొండలోని మంత్రి క్యా ంపు కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ నరసింహులు జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్ల నరసింహులు 1926అక్టోబర్ 2న జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండిలో జని ్మంచారన్నారు. ప్రజలకు జరుగుతున్న అవమానలపై తిరగబడ్డ నరసింహులు ఉద్యమ బాట పట్టారని అన్నారు. విస్నూర్ రామచంద్రారెడ్డిని తల్లి జానమ్మకు ఉద్యమం ద్వారా ముచ్చేమటలు పట్టించిన యోధుడు నల్ల నరసింహులు అని కొనియాడారు. తనను అనేక మార్లు జైలులో వేసిన తన పోరాటాన్ని వీడని మహానీయులు నల్ల పులిగా పేరుగాంచారన్నారు. నల్ల నరసింహులు చేసింది వ్యక్తుల పోరాటం కాదని వర్గ పోరాటంఆయన త్యాగాలు యావత్ తెలంగాణ ప్రజలందరు మరువలేరని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎన్ఐఏ సోదాలు

హన్మకొండ, ప్రభాతవార్త

తాడ్వాయిలో పోలీసులు అదుపులో నలుగురు నక్సెలైట్లు, పోలీసులు విచారణ చేయగా వరంగల్ నగరంలో పైడిపెల్లిలో ఉన్నట్లు చెప్పారు. దీంతో పైడిపెల్లి గ్రామం ఒకసారిగా ఉలిక్కిపడింది. పైడిపల్లి జన్ను శాంతమ్మ ఇంట్లో ఉన్నామని చెప్పడంతో హంటర్ రోడ్ అనిత ఇంట్లో ఎన్ఐఏ సోదాలు జరిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## టెట్ అర్హత ఉన్నవారికే
# పదోన్నతులు కల్పించాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్02, ప్రభాతవార్త

విద్యాహక్కుచట్టం 2009నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచింగ్ ఎడ్యుకేషన్



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను అనుసరించి టెట్ అర్హత ఉన్న వారికే ప్రమోషన్‌లు కల్పించాలని టెట్ క్వాలిఫై ఉపాధ్యాయ సభ్యులు సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హతగల ఉపాధ్యాయులతోనే నియామకాలు, ప్రమోషన్‌లు ఉండాలన్నారు. ఆర్‌టిఏ 2009, ఎన్‌సిటిఈ నిబందనలు ఇదే విషయాన్ని దృవీకరిస్తున్నాయన్నారు. వెంటనే క్వాలిఫైడ్ అభ్యర్థులతో ప్రమోషన్ లిస్ట్‌లు తయారుచేసి ప్రమోషన్‌లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, వి.ప్రకాష్, సిహెచ్ రమేష్, శ్రీనివాస్, రవి, నాగముని, వెంకటేశ్వర్లు, వీరన్న, శంకర్, సతీష్, బాబురావు, మురళి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలు తప్పులు సరిదిద్దుకొని
# సన్మార్గంలో నడవాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

క్షణికావేశంలో తెలియక కొంతమంది తప్పులు చేస్తారని ఆ తప్పులను గుర్తించి సరిదిద్దుకొని సన్మార్గంలో నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా జనగామ పట్టణంలోని సబ్‌జైల్‌లో గాంధీ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, జిల్లా లీగల్‌సెల్ సెక్రటరీ, సీనియర్ సివిల్‌జడ్జి సి. విక్రమ్, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, జైలర్‌పి. కృష్ణకాంత్ పాల్గొని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ మహాత్మాగాంధీజీ చూపిన మార్గంలో నడిచి అందరు ప్రశాంతమైన జీవనం కొనసాగించాలన్నారు. క్షణికావేశంలో తెలియక కొంతమంది తప్పులు చేస్తారని



ఆ తప్పులను గుర్తించి సరిదిద్దుకొని సన్మార్గంలో నడుచుకోవాలని కోరారు. జైల్లో ఉన్న ఖైదీలకోసం ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి బయటకు వెళ్లిన తరువాత ప్రభుత్వం వివిధ రుణ సదుపాయాలు అందుబాటులోకి తెచ్చాయని వాటి ద్వారా ఉపాధి పొందాలన్నారు. మానసికంగా, శారీరకంగా, ధృఢంగా ఉండాలని ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని ఖైదీలకు సూచించారు. ఖైదీల సౌకర్యార్థం మంచి రుచికరమైన భోజనం ఏర్పాటు చేయాలన్నారు. జైల్లో టీవీలు ఏర్పాటు చేయడం జరిగిందని మంచి మంచి కార్యక్రమాలు వీక్షించాలన్నారు. సబ్‌జైల్‌లోని వసతులను పరిశీలించారు. ఖైదీలకు కావాల్సిన సౌకర్యాలు అందుతున్న సేవల గురించి సబ్‌జైలర్‌ను అడిగి తెలుసుకున్నారు. గాంధీ జయంతి సందర్భంగా సబ్‌జైల్‌లో ఖైదీలకు ఆటల పోటీలు నిర్వహించారు. అందులో ప్రతిభ కనబరిచిన వారికి కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో జనగామ పట్టణ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్, జైల్ డాక్టర్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

